# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 18, మే 2023 | 16 పేజీలు




## ఆరోగ్య తెలంగాణ దిశగా బస్తీ దవాఖానాలు



2లో...

## తరుగు పేరుతో దండుకుంటున్న
# దళారుల దగా



జమ్మికుంట, ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎన్ని విధాల మార్పులు వచ్చినా నేటికి రైతన్నల తలరాతలను పాలకులు మార్చలేకపోతున్నారు. ఆరుగాలం కష్టించి అమ్ముకోవడానికి ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సెంటర్లు, సింగిల్‌విండోల (సహకార సంఘాల) ద్వారా కొనుగోళ్లు నత్తనడకన నడుస్తున్నాయి. అక్కడ కూడా క్వింటాకు 4కిలోలు కోతలు విధిస్తున్నారు. సిబ్బంది రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నారు. గత వారం రోజులుగా ఎండలు మెండుగా దంచికొడుతున్నాయి. రైతులు హార్వెస్టర్లతో రేయింబవళ్లు వరి కోతలు కోయిస్తున్నారు.

2లో..

క్వింటాకు 8కిలోల నుండి 10 కిలోల వరకు కోత

మిల్లుల్లో నేరుగా క్వింటాల్‌కు ధర 1500-1650

నత్తనడకన సర్కారు





## మండుతున్న
# ఎండలు



2లో..

**నిర్మానుష్యంగా రద్దీ ప్రాంతాలు, వ్యాపార కేంద్రాలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గత వారం రోజులుగా భానుడు తన విశ్వరూపాన్ని చూపుతున్నాడు. భానుడు భగ్గుమంటుండటంతో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. వేసవి మొదలు సమయంలో గత కొన్ని రోజుల వరకు అకాల వర్షాలతో వాతావరణం చల్లగా ఉన్నప్పనటికీ, ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి.

# గుట్టలు గుటుక్కు

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలంలో గుట్టు చప్పుడు కాకుండా పురాతన గుట్టలను తవ్వేస్తున్నారు. గ్రానేట్ కోసం క్వారీలను ఏర్పాటుచేసుకొని యథేచ్ఛగా వ్యాపార దందాలు చేసుకుంటున్నారు. ఈ తతంగంపై ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోగా, అసలు ఈ అనుమతులు ఎవరు ఇస్తున్నారంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు.

యథేచ్ఛగా అండ దండలతో గ్రానేట్ క్వారీల వ్యాపారాల దందా

అనుమతులు ఎవరు ఇస్తున్నారని ప్రజాప్రతినిధుల ఆవేదన

పది సంవత్సరాల క్రితమే గ్రామపంచాయితీల అనుమతులట

2లో...



## అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే
# జరిగేలా కృషి చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త : ఆరోగ్య శాఖ అధికారులు, క్షేత్ర సిబ్బంది చాలెంజ్‌గా తీసుకుని జిల్లాలో ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. క్రమం తప్పకుండా పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు.

వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

# తరుగు పేరుతో దండుకుంటున్న దళారుల దగా

మొదటి పేజీ తురువాయి..

రోడ్లమీద వడ్లు ఆరబెడుతుండడంతో మండె ఎండలకు 48గంటల్లోనే వడ్లు వందశాతం ఎండుతున్నాయి. అయినప్పటికి అమ్మకానికి ఐకెపి, పిఏసిసి కేంద్రాలకు అమ్మకానికి తీసుకువెళ్తే తేమ, తాలు, సంచి తరుగు అనేక కుంటి సాకులతో 40కిలోల బస్తాకు రెండు కిలోల తరుగు తీసేస్తు ఒడగా క్వింటాకు 4-5కిలోలు సర్కార్ సెంటర్లు దోచుకుంటున్నాయి. మరోకపక్క పట్టాదారు పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ బుక్‌లు అనేక చిక్కులు ముడిపెడుతూ రైతులను ఇబ్బంది పెడుతుండడంతో వారు దళారులను ఆశ్రయిస్తున్నారు. పారాబాయిల్డ్ రైస్‌మిల్లులు గ్రామాలలో క్యాన్వసింగ్ బ్రోకర్లను ఏర్పాటు చేసుకుని నేరుగా మిల్లులకు ట్రాక్టర్ల ద్వారా చేరవేసుకుంటున్నారు. ఇక్కడికి వస్తే వడ్లు పచ్చిగా ఉన్నాయంటూ క్వింటాల్‌కు 1500-1650 రూపాయలు చెల్లిస్తున్నారు. మరోకపక్క క్యాన్వసింగ్ బ్రోకర్లు దళారుల సహకారంతో గ్రామాలలో కళ్లాల కాడనే కాంటాలు నిర్వహించుకుని 1650 రూపాయల నుండి 1800 రూపాయలకు కొనుగోళ్లు చేస్తున్నారు. ఐకెపి, పిఏసిసిల వద్ద ప్రభుత్వ పరంగా గ్రేడ్ ఏ రకానికి 2060 రూపాయలు, గ్రేడ్ బి రకానికి 2040 రూపాయలు కొనుగోళ్లు చేస్తున్నారు. వ్యవసాయం చేసిన రైతలలో ఎక్కువ శాతం కౌలుదారులు ఉండడంతో వారికి పట్టాదారు పాస్‌బుక్‌లు లేక, బ్యాంకు అకౌంట్లు లేక, అష్టకష్టాలు పడుతున్నారు. నిబంధనల పేరుతో ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాలు, నాణ్యత పేరుతో మిల్లర్లు, దళారులు రైతులను నిట్టనిలువున హుజురాబాద్ నియోజకవర్గంలో దోచుకుంటున్న వారి కోసం ప్రజాప్రతినిధులు కన్నెత్తైన చూడడంలేదు. జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నప్పటికి అంతంత మాత్రంగా కొనుగోళ్లు చేస్తూ, అలంకార ప్రాయంగా మిగిలిపోతున్నాయి. జిల్లాలోనే వ్యవసాయ మార్కెట్ ఉన్న జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో పారాబాయిల్డ్ మిల్లులలో గతంలో మిల్లర్లు సిఎంఆర్ కింద ప్రభుత్వం నుండి తీసుకున్న వందలాది లారీల వరిధాన్యాన్ని అధిక లాభాలు వస్తుండడంతో బయటి రాష్ట్రాలకు వక్రమార్గంలో అమ్ముతున్నారు. ఆ మిల్లులు గత వేసంగి బాపత్తు సిఎంఆర్ ధాన్యం ఇప్పటికి మర ఆడించి బియ్యం ప్రభుత్వానికి అందించలేదు. అధికారుల లెక్కల్లో పట్టుబడకుండా ఈ ప్రాంతంలో సీడ్ వరిధాన్యంలో మేల్, ఫిమేల్ (ఆడ, మగ) వరిధాన్యాన్ని ఎక్కువ శాతం పండిస్తుండడంతో మేల్ వరిధాన్యాన్ని సీడ్ కంపెనీలు కొనుగోలు చేయవు. దీన్ని అదునుగా తీసుకున్న రైస్ మిల్లుల వ్యాపారులు క్వింటాకు 1500 చొప్పున తక్కువ ధరలకు వందలాది లారీలు కొనుగోలు చేసారు. ఆ ధాన్యాన్ని సిఎంఆర్ కింద చూపడానికి ఇది ఒక అవకాశం. హుజురాబాద్ ప్రాంతంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధి నుండి రోజుకు సుమారు 20-50 లారీల వరిధాన్యం దళారులు కళ్లాల వద్దనే కాంటాలు వేసి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బయట రాష్ట్రాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయినికి చెసరూపేన గండికొడుతున్నారు. జమ్మికుంట పట్టణానికి చెందిన ఇద్దరు పారాబాయిల్డ్ రైస్‌మిల్లర్లు ఇప్పటికి ఒక్కొక్క రైస్‌మిల్లులు 200 లారీల వరిధాన్యం కొనుగోలు చేసాయి.



**ప్రభుత్వ ఆధేశాలు.. వరిధాన్యం కొనుగోళ్లలో వ్యాపారుల బేఖాతారు...:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతుండడంతో రైతులు మోసపోకుండా ఆర్డీవోలు, జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి రైతులు నష్టపోకుండా మద్దతు ధరలు లభిస్తున్నాయా.. లేదా.. అని చూడాల్సిందిపోయి. పట్టణాలకే పరిమితమై ఆధేశాలు జారిచేస్తుండడంతో గ్రామాలలో కళ్లాల వద్దనే కాంటాలు వేసి దండుకుంటున్న దళారులు, ప్రభుత్వ ఆధేశాలను బేఖాతరు చేస్తున్నారు. ఐకెపి, పిఏసిసి కేంద్రాలలో అమ్ముకున్న రైతులకు మాత్రమే ఎకరాకు 2000-4000 వరకు నష్టపోతున్నారు. బయట దళారులకు అమ్ముకుంటున్న రైతులు ఎకరాకు 8000-10000రూపాయలు నష్టపోతున్నారు. దిగుబడి ఎకరాకు 22క్వింటాల్ మొదలుకుని 25క్వింటాల్ వరకు దిగబడి వస్తున్నది. పౌరసరపరాల అధికారులు హుజురాబాద్ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి నేరుగా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వరికోతలు గ్రామాలలో ఇప్పటి వరకు కేవలం 50శాతం మాత్రమే జరిగినట్లు ఇంకా 50శాతం కోతలు జరగవల్సి ఉన్నాయి. 20శాతం వరిధాన్యం ఇంకా రోడ్లపైననే ధాన్యం కొనుగోళ్లు చేసే నాథుడు లేక.. తక్కువ ధరలకు కట్టబెట్టలేక ఆ ధాన్యం కుప్పలను చూసుకుంటూ రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు నష్టపోకుండా 90శాతం మంది రైతాంగానికి నిబంధనలకు లోబడి ఎంఎస్‌పి ధరలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**తూకంలో మోసం జరిగితే ఫిర్యాదు చేయండి...:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాలలో మోసం జరిగిన తాలు, తేమ పేరిట ధాన్యం కట్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ గురువారం ఆధేశాలు జారీ చేసారు. మిల్లుల్లో తాలు, తేమ పేరిట తరుగు తీస్తే చర్యలు తప్పవని మిల్లర్లను హెచ్చరించారు. తాలు, తరుగు పేరున వస్తున్న ఫిర్యాదులపై అదికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆధేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆక్రమాలు జరిగితే నేరుగా 1967, 18004250033 ట్రోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

# అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా కృషి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

క్రమం తప్పకుండా పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధజలో సంస్థాగత, సాధారణ ప్రసవాలు, ఆరోగ్య మహిళా కార్యక్రమం, టీబీ పరీక్షల పురోగతిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థాగత ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలని చెబుతున్న కొన్ని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వందశాతం ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రులలో జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ఏఎన్‌ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఏ ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రిలో జరుగుతున్నాయో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. చందుర్తి, కోనరావుపేట, వేములవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గైనకాలజిస్టు, రాత్రిపూట కూడా అందుబాటులో ఉంటున్న దృష్ట్యా సాధ్యమైనంత ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించినందున సాధ్యమైనంత మేర ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా ఏఎన్‌ఎంలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని ఏఎన్‌ఎంలను హెచ్చరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సి పరిధిలో రిఫర్ చేసిన 16కేసులను కంట్యూర్‌లో చేసుకుని వచ్చే బుధవారంలోగా అందరూ జిల్లా ఆసుపత్రికి వెళ్లేలా ఏఎన్‌ఎంలు ప్రద్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్షయ వ్యాధి బాధితులను గుర్తించేందుకు శాంపిల్‌ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ పర్యవేక్షకులు ఏఎన్‌ఎంలకు చెప్పారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలన్నారు. డెంగ్యూ కేసులను పూర్తిగా అరికట్టేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ఇప్పటి నుండి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు డ్రైడేను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రధానంగానీటి నిల్వ లేకుండా జాగ్రత్త పడాలన్నారు.

### సమగ్ర వివరాలు అందించకుంటే ఎట్లా...?

ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీ అయిన వారి వివరాలు సమగ్రంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యపై సీరియస్ అయ్యారు. గురువారం కరెక్ట్ డేటాతో రావాలని మెడికల్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిహెచ్‌వో ఆంజనేయులుపై తగు చర్యలను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ బాధితుల కోసం సిద్ధం చేస్తున్న డయాలసిస్ యూనిట్‌ను సందర్శించారు. అలాగే డిస్ట్రిక ్ట ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను సందర్శించారు. నవజాత శిశువులు, శిశువులలో శారీరక, నరాల సంబంధిత వైకల్యాలను నివారించడానికి, తగ్గించడానికి డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ దోహదం చేస్తుందన్నారు. జూన్ 2లోగా ఈ రెండింటిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఫిజియోథెరపీ సేవల విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీపీ ల్యాబ్‌ను సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుట్టు చప్పుడు కాకుండా పురాతన గుట్టలను తవ్వేస్తున్నారు

మొదటి పేజీ తురువాయి..



ఇప్పటికే రేకొండ, చిగురుమామిడి గుట్టలపై తవ్వకాలు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల మరో కొత్త గుట్ట రేకొండ తీగల గుట్టను తవ్వటానికి చిగురుమామిడి గ్రామానికి చెందిన ఓ పొలిటికల్ లీడర్‌కు బంధుత్వం ఉన్న కరీంనగర్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త శ్రీకారం చుట్టినట్లు, పబ్లిక్ హియరింగ్ కూడా తూతూ మంత్రంగా ముగించినట్లు తెలిసింది. అసలు అనుమతులు ఎవరు ఇస్తున్నారని ప్రభాతవార్త ఆరా తీయగా పది సంవత్సరాల క్రితమే గ్రామపంచాయితీ గ్రానేట్ క్వారీ నిర్వహణకు అనుమతులు లభించాయని అంటున్నారు. క్వారీ అనుమతుల గురించి ప్రస్తుత పాలకులకు ఎటువంటి సమాచారం గానీ, అనుమతులు గానీ లేవని అంటున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త పీచుపల్లి, రేకొండ, చిగురుమామిడి గ్రామాల సర్పంచ్‌లు వివరణ కోరగా తమను క్వారీ అనుమతుల గురించి ఎవరు సంప్రదించలేదని, గుట్టల తవ్వకాలపై తమకేమి తెలియదని అంటున్నారు. ప్రస్తుత గ్రామపంచాయితీలు గానీ, మండల అధికారుల అనుమతులు గానీ అవసరం లేకుండానే గుట్టలను తవ్వేస్తున్నారు. అధికారిక పబ్లిక్ హియరింగ్ లేకుండానే అనుమతులు ఏ విధంగా ఇస్తున్నారని మండల ప్రజలు, మేధావులు, విద్యావంతులు, పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. గుట్టల తవ్వకాలతో ఈ ప్రాంతంలో అనేక నష్టాలు ఉంటాయని, పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని, ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, పశుపక్షాధుల జీవనం సైతం దుర్భరం అవుతుందని, వ్యవసాయ పంట పొలాల్లో దుమ్ముచేరి పంటలకు బారీ నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రానేట్ కోసం క్వారీల ఏర్పాటుకు ఈ ప్రాంతానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తుల పేర్ల మీద అనుమతులు వస్తున్నాయని, వీటి ఏర్పాటు వలన ఈ ప్రాంతానికి ఎటువంటి లాభం లేదని ? ఏవరి స్వార్థానికి ? ఎవరి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు ఈ గుట్టలు వేదికగా మారుతున్నాయో తెలియడం లేదని సంబంధిత గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఆరోగ్య తెలంగాణ దిశగా బస్తీ దవాఖానాలు

మొదటి పేజీ తురువాయి..

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** పట్టణాల నుండి పల్లెల వరకు సత్వర వైద్య సహాయాన్ని అందించి ఆరోగ్య తెలంగాణను సాధించే దిశగా బస్తీ దవాఖానాలను ఆచరణలోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో 21.30లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటేనే భయపడే రోజులుండేవని, ఇప్పుడు కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సకల వసతులను, సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడంతో, ప్రజలకు ఎదైన వ్యాధివస్తే ప్రైవేటు ఆసుపత్రులకు కాదు ప్రభుత్వ ఆసుపత్రికే వెల్దాం అనేలా ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై బలమైన నమ్మకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఆ దిశగా ప్రతి 10 వేల మందికి ఒక బస్తీ దవాఖానాను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బస్తీ దవాఖానాలో ఒక డాక్టర్, ఒక ఫాస్ట్ నర్స్, ఒక నర్స్‌తోపాటు, మందులు, రోగనిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. తదుపరి బస్తీ దవాఖానాను అనుకొని ఏర్పాటు చేసిన యోగా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, గందే మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

మొదటి పేజీ తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా భానుడు తన విశ్వరూపాన్ని చూపుతున్నాడు. భానుడు భగ్గుమంటుండటంతో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. వేసవి మొదలు సమయంలో గత కొన్ని రోజుల వరకు అకాల వర్షాలతో వాతావరణం చల్లగా ఉన్నప్పనటికీ, ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎండలు 40డిగ్రీల పైనుంచి నమోదవుతున్నాయి. ఇక రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పరిస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది. సాధారణంగా రామగుండంలో వేడి ఎక్కువగా ఉంటుంది. భానుడు నిప్పులు కక్కుతుండటంతో 45 డిగ్రీలపైనే ఉష్ణోగ్రత్తలు నమోదవుతున్నాయి. భానుడు భగ్గుమంటుండటంతో ఎండ వేడికి ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. ఉదయం 9గంటల నుంచే ఎండ తీవ్రత ప్రారంభమై సాయంత్రం 5, 6గంటల వరకు ఉష్ణోగ్రతలు అదేవిధంగా కొనసాగుతున్నాయి. దీంతో జనం అవసరాల కోసం భయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం 9గంటలలోపే తమ అవసరాలను తీర్చుకొని ఇండ్లకు చేరుకుంటున్నారు. అయితే జనం ఎవ్వరూ కూడా బయటకు రాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంతాల్లో ప్రధాన ఏరియాలన్ని బోసిపోయి నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.

# ఉపాధి కూలీల పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలి -సీపీఎం



**మోత్కూరు ప్రభాతవార్త:**
ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో కనీస వసతులు, త్రాగునీరు, టెంటు, ప్రాథమిక చికిత్స పెట్టే లాంటి కనీస వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గ్రామాలలో వలసలు నివారించి, స్థానికంగా పనులు కల్పించాలని, వామపక్షాలు అనాడు యుపిఎ ప్రభుత్వంతో పోరాడి సాధించిన, ఉపాధి హామీ చట్టాన్ని, నేటి మోడీ ప్రభుత్వం, ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఉపాధి హామీ ప్రదేశాలలో కాసేపు సేద తీరేందుకు నీద, త్రాగెందుకు నీళ్ల లేక, ఎండ త్రీవతతో కూలీలు అల్లాడుతున్నారని, ఇంటి నుంచి త్రాగునీరు పట్టుకెలాల్సిన దుస్థితి ఉందని అన్నారు. కొలతల్లో తేడాలు ఉన్నాయని, డబ్బుల్లో కోతలు విధిస్తున్న అధికారులు, చట్ట ప్రకారంగా వారికి కల్పించవలసిన, సౌకర్యాలపై మాత్రం దృష్టి పెట్టడం లేదని, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉపాధి కూలీలు వడ దెబ్బ బారిన పడుతున్నారని అన్నారు. అస్వస్థతకు గురైతే ప్రాథమిక వైద్యం కూడా అందని పరిస్థితి ఉందని, ఇటీవల కేంద్రం తెచ్చిన నూతన నిబంధనల ప్రకారం ఉదయం, సాయంత్రం రెండుసార్లు కూలీల ఫోటోలు అప్‌లోడ్ చేస్తేనే కూలీలకు రోజువారీ పూర్తి కూలీ అందుతుందని, దీంతో కూలీలు, కుదయం నుండి సాయంత్రం వరకు పని ప్రదేశాలలో ఉండవలసి వస్తుందని, ఈ క్రమంలో తప్పనిసరిగా ఆయా ప్రాంతాలలో, త్రాగునీరు, నీడు కోసం టెట్, ప్రాథమిక చికిత్స పెట్టే, ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20% అదనపు భత్యం కూడా చెల్లించేవారని, తదితర సౌకర్యాలు కల్పించాలనే నిబంధనలు ఉన్నా, క్రమ క్రమంగా ఈ చట్టానికి కేంద్రం నిధుల్లో కోత విధించటంతో సౌకర్యాలు కుదించుకుపోతున్నాయని విమర్శించారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం మూలంగా ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరులో చెక్‌డ్యాం నిర్మించాలి

## -కొండగడప ప్రధాన రోడ్డు వెంట రిలే నిరాహార దీక్ష



**మోత్కూరు ప్రభాతవార్త:**
మోత్కూరు పురపాలక పరిధిలోని కొండగడప బిక్కేరులో చెక్ డాం నిర్మించాలని, ఇసుకను తరలించవద్దని స్థానికులైన కొప్పుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు బుధవారం కొండగడప ప్రధాన రోడ్డు వెంట రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. తొమ్మిదేళ్ల క్రితం కొండగడపకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చెక్ డాం నిర్మాణం కోసం హామీ ఇచ్చారని, ఆ హామీలు నెరవేర్చాలని స్థానికు డిమాండ్ చేశారు. బిక్కేరు వెంట సుమారు 400 ఇసుక బోర్లు ఉన్నాయని, చెక్ డాం నిర్మాణం వల్ల ఇసుక పోట్లకు సరిపడా నీరు అందుతుందని తెలిపారు. ఇసుకను తరలించడం వల్ల తమ భూగర్భ జలాలు వట్టిపోయి, ఇసుకపోరులకు నీరు దొరకక వ్యవసాయం చేసుకోవటం కష్టంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డాం నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శ్రీధర్‌రెడ్డి, మోత్కూర్ మున్సిపల్ 4 వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మ యాదయ్య, పసునూరి వెంకటరెడ్డి, కొమ్ము రాములు, తొంట తిరుపయ్య, నోముల రమేష్, పొన్నగాని యాదగిరి, లెంకల ఐలుమల్లు, లెంకల యాదగిరి, బోడ చంద్రయ్య, గజ్జలి మహేష్, దొంతరబోయిన భారతమ్మ, పూలమ్మ, ఎల్లమ్మ, తోంట గిరిబాబు, గోలి బిక్షం, శ్రీశైలం, ముత్తయ్య, ఉప్పలయ్య, నరేష్, యాదయ్య, ఎల్లప్ప, సుగుణమ్మ, యాదమ్మ, ఊరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మోత్కూరు మండల నాయకులు రిలే దీక్షకు మద్దతుగా మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రు, అవిశెట్టి ఐలుమల్లు, మోత్కూరు సురేష్, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, అన్నపు వెంకన్న, తోట్ల యాదగిరి, బందెల రవి, ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య తదితరులు మద్దతు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపిద్దాం

**మోత్కూరు ప్రభాతవార్త:**



మండలంలోని పనకబండ గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బూత్ నెంబర్ 21 బుధవారం బూత్ మీటింగ్‌లో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ.. వంద మందికి ఒకరిని నియమించడం జరిగిందని, మనమంతా కలిసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యేని అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. మనం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మాజీ సర్పంచ్ బత్తిని హనుమంతు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి, లోతుకుంట దేగయ్య, అప్పం జలంధర్, వల్లందాస్ సత్తయ్య, పొన్నెబోయిన రాములు, లోతుకుంట బక్కయ్య, వడ్డేపల్లి యాదగిరి, బట్టు రాజు, మల్లు, లోతుకంట మచ్చగిరి, వడ్డేపల్లి పరశురాములు, వడ్డేపల్లి రాములు, లోతుకుంట లచ్చయ్య, బత్తిని మురళి, బత్తిని సోమయ్య, సైదులు, గంధమాల కృష్ణయ్య, గట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 22వ తేదీన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. జిల్లా స్థాయిలో పాల్గొని బహుమతులు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ మానే ఉమాదేవి, సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ప్రతిభా రాజేష్, ఏపీఎం యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.






# నిజాయితీ చాటుకున్న యువకులు

## దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగింత

## అభినందించిన ఎస్సై సతీష్

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని కల్లూర్‌రోడ్ ప్రాంతంలోని పాత ఆనంద్ షాపింగ్ మాల్ వద్ద గులాబి రంగు పర్సు గుర్తు తెలియని వ్యక్తులది పడిపోగా గమనించిన మణికంఠ స్టూడియోలో పనిచేస్తున్న ఎల్ల సాయి, దామ రాకేష్‌లు తీసుకున్నారు. ఆ పర్సు ఓపెన్ చేసి చూడగా అందులో రెండు తులాల బంగారు నక్లెస్, ఒక తులం బిస్కెట్ బంగారం, రూ. వెయ్యి నగదు ఉంది. నిజాయితీ చాటుకున్న యువకులు అట్టి పర్సును బాధితులకు అప్పగించాలనే ఉద్దేశ్యంతో ఫోటో స్టూడియో చలిగంటి వినోద్ దృష్టికి తీసుకెళ్లగా ఎస్సై సతీష్‌కు సమాచారం అందజేశారు. అట్టి షాపింగ్ మాల్‌లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి పర్సు పోగొట్టుకున్న వ్యక్తులు మెట్‌పల్లి పట్టణానికి చెందిన వారని గుర్తించి వారికి సమాచారం అందజేశారు. బాధితురాలు ధనలక్ష్మి పోలీసుస్టేషన్‌కు వచ్చి ఎస్సైని కలిసి ఆధారాలు పరిశీలించి అప్పగించారు. అనంతరం ఎస్సై సతీష్ మాట్లాడుతూ తమకు దొరికిన పర్సును బంగారాన్ని నిజాయితీగా యాజమానులకు అందజేయాలని ఆలోచించి తమను సంప్రదించిన సాయి, రాకేష్‌లను అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెరచంద్రశేఖర్, పాత్రికేయులు చలిగంటి వినోద్, గోరుమంతుల నారాయణలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కారులో మంటలు

## ప్రాణపాయం నుండి తప్పించుకున్న వ్యక్తి

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణ శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతంలో టాటా ఇండికా విస్టా కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. కారు యాజమాని సుర బక్కయ్య వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామం నుండి కోరుట్లకు తన కారులో వస్తున్నానని, ఒక్కసారిగా కారు నుండి పోగలు రావడాన్ని గుర్తించి, కారు బ్యానెట్ తెరువగా మంటలు అంటుకున్నాయని, మంటలు చెలరేగడాన్ని గుర్తించి తాను బయటకు రావడంతో కారు పూర్తి అగ్ని ఆహుతయ్యిందన్నారు. విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందజేయగా, ఫైర్ సిబ్బంది మంటలారా ్ఫరు. ప్రమాదాన్ని పసిగట్టడంతో బక్కయ్య ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు.

# 3వ వార్డులో సంజయ్‌కుమార్ పర్యటన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని 3వ వార్డులోని మాదాపూర్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ కాలనీలో పర్యటిస్తూ కాలనీ వాసులను అప్యాయంగా పలుకరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా, లేవా అని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మరోమారు అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడతాయని, బంగారు తెలంగాణగా మారుతుందన్నారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్‌లు, మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో పలువురు కాలనీ వాసులు సమస్యలను సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల జీవితాలతో ఆటాడుకుంటున్న మిల్లర్లు

**సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్**

*మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త*

మాడ్గులపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామ పంచాయితీలో పిఎసిఎస్ సల్కునూరు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఐకెపి పిఎసిఎస్ ద్వారా గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మొన్నటివరకు అకాల వర్షాలతో ధాన్యం తడుస్తూ మొలకెత్తడం జరిగిందన్నారు. వారం రోజులుగా తడిసిన ధాన్యాన్ని రైతులు ఎంతో శ్రమించి ఆరబెట్టుకోవడం జరిగిందన్నారు. ధాన్యం మ్యాక్చర్ వచ్చినప్పటికీ కనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి సిబ్బంది హమాలీలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కల్పించకపోవడంతో లారీలకు లోడ్‌చేసిన తర్వాత వారం రోజుల



నుండి మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకుండా కొర్రీలు పెట్టడం వలన సరైన సమయంలో లారీలు కొనుగోలు కేంద్రాలకు రాకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎగుమతి చేసిన ధాన్యం మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకుంటే లారీ వెంటనే తిరిగి కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తే ధాన్యం త్వరగా పూర్తవుతుందన్నారు. మిల్లర్లు ధాన్యం పలుకు ఉందని, ముక్కినాయి బియ్యం నూకలు అవుతున్నాయి అని రకరకాల సాకులు చెబుతూ ధాన్యాన్ని సరైన సమయంలో దిగుమతి చేసుకోకపోవడం కారణంగా లారీ వాళ్ల సమయం మిల్లుల్లో వృథా కావడంతో ఇబ్బందులు పడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డిఎస్ఓలతో పాటు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మిల్లర్లు, గోదాంలకు ఎగుమతి చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేయించినట్లయితే పది పదిహేను రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ధాన్యం పూర్తవుతుందని, అదేవిధంగా మండలంలోని రైతాంగాన్ని ఆదుకున్న ఆరు అవుతారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి సింగం రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, జానయ్య, ఎల్లమ్మ, రాములు, కృష్ణ, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*నాగారం 17 ప్రభాతవార్త*



ఈ నెల 15 నుంచి 23 వరకు జరిగే పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ మండల పరిధిలోని ఈటూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించి రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపిడిఓ శోభరాణి, ఎంపిఓ దార శ్రీనివాస్, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, పంచాయతీ కార్యదర్శి భవాని శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

*తుంగతుర్తి 17 ప్రభాతవార్త*



అంధత్వ రహిత సమాజమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావులపల్లి తండా గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవుని అవయవాల్లో కన్నుకు ప్రాధ్యాత ఉందని కళ్లు కనపడకపోతే ప్రపంచమే చూడలేమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి చూపులేని వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ వెంకన్న, డాక్టర్ నాగునాయక్, వైద్య సిబ్బంది సోమయ్య, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పులాని, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

*మోత్కూరు ప్రభాతవార్త:*



మోత్కూరు మండల పాలడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ పెద్దలు కొంపెల్లి నర్సయ్య(92) మంగళవారం అకాల మరణాన్ని చింతిస్తూ, నర్సయ్య నాటి నుండి నేటి వరకు ముువ్వెన్నెల కాంగ్రెస్ జెండాను వీడకుండా, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల పాలన కంటే ముందు నుండి ఒక నమ్మకమైన సిద్ధాంతం గల కార్యకర్తగా క్రియాశీలకంగా పని చేశారని, వారి మరణం కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పాలడుగు గ్రామ శాఖ పక్షాన వారి కుటుంబ సభ్యులకు రూ.6వేలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, ముక్కముల గంగుముల్లు, కందికట్ల గణేష్, ముక్కర్ల మహేష్, నర్సిహ్మా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### మాడ్గులపల్లి ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవాకేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆగ్రో రైతు సేవాకేంద్రంలో నిల్వ ఉంచిన విత్తనాలు, ఎరువులు, క్రిమ సంహారక మందులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన ఆథరైజ్‌డ్ డీలర్ల మాత్రమే రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ తీసుకొని రావాలని, రైతులు ఎవరు, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు విత్తనాల విక్రయ డీలర్లు ఎవరైనా నకిలీ, మొలకెత్తిన విత్తనాలను అమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ సబ్సిడీపై పచ్చిరొట్టె విత_నాల విక్రయ డీలర్లు ఎవరైనా నకిలీ, మొలకెత్తని విత_నాలను అమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు అమ్మినప్పుడు ఆన్‌లైన్ చేసిన తర్వాత మాత్రమే విక్రయించాలని కలెక్టర్ సూచించారు. విత్తనాలు ఎరువులు అమ్మకంలో ఎటువంటి జాప్యం జరిగినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఆగ్రోరైతు సేవాకేంద్రం నిర్వాహకుడు కట్టా సిదార్థరెడ్డిలు ఉన్నారు.

## సిఎంకప్ 2023 మండల స్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ

*మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సెవంత్‌డే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించిన సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడం కోసం గ్రామీణ క్రీడలు ఎంతో దోహదపడ్డాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుడ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. మండల జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్మమంలో ఎంపిడిఓ దండా జితేందర్ రెడ్డి, మండల క్రీడల మండల నోడల్ అధికారి ఆగమోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపిఓ రవికుమార్‌తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు

## కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలి

*అర్వపల్లి 17 ప్రభాతవార్త*



ఈ నెల 19న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని ఏపూర్ గ్రామంలో జన్మించిన కామ్రేడ్ జన్నన్న కార్యకర్తగా తన ఉద్యమ ప్రస్తావనాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదిగాడని అన్నారు. తన 64 సంవత్సరాల వయసులో 40 సంవత్సరం విప్లవ ఉద్యమానికి అంకితమై 14 సంవత్సరాలు రహస్య జీవితం గడిపారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమ కార్యాచరణ కొనసాగిందన్నారు. కామ్రేడ్ జన్నన్న త్యాగం మహోన్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక వీరభద్రం, వెంకన్న, సోమయ్య, నర్సయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, వెంకటయ్య, సతీష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

*నాగారం 17 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఫెస్టీసైడ్స్ మరియు ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ఉన్న సాయి నాథ్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రైతులు ప్రభుత్వం సూచించే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణం లేని విత్తనాలు కొనుగోలు చేసి దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించి నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఓ రమ్యతేజ, కానిస్టేబుళ్లు నాగరాజు, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుంది

## పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల యూనిట్ టిపిసిఏ యూనిట్ ఉపాధ్యాక్షుడిగా గొర్రె విద్యాసాగర్ పెన్షనర్స్ కు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం విద్యాసాగర్ పుట్టిన రోజు వేడుకలను ఆయన స్వగృహంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌కట్ చేయించి, 12 మంది నిరుపేద వృద్ధులకు గొడుగులు, పాదరక్షలు అందజేశారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్



మాట్లాడుతూ తమ సంఘంలో సభ్యుల ప్రతి ఒక్కరి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వేడుకల్ని తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు ఎండి యాకూబ్, వి.ప్రకాష్, కె.సత్య నారాయణ, మహిళా కార్యదర్శి బి.కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, సంయుక్త కార్యదర్శి వనమాల సత్య నారాయణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్, కార్యదర్శి మురళీదర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిత్రుని జన్మదిన సందర్భంగా 14 మంది మిత్రులు రక్తదానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నేటి యువత జన్మదిన వేడుకలు ఉల్లాసంగా జరుపుకుంటున్న వేడుకలను భిన్నంగా జగిత్యాల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో తమ మిత్రుని జన్మదిన సందర్బంగా బుధవారం రక్తదానం చేశారు. సమాజానికి తమవంతు సహాయం అందించాలని ఆలోచనతో మిత్రుడు మేకల సంజయ్ జన్మదినం సందర్బంగా 14 మంది మిత్రులు అందరు కలిసి జగిత్యాల గవర్నమెంట్ హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంకుకు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో మిత్రులు పుల్లూరి ఫనీంద్ర, మణిదీప్, శ్యామ్, గణేష్, పవన్, వివేక్, వెంకటేష్, అరుణ్, భరత్, సోహెల్, వినయ్, సాయినితిన్, ప్రణయ్, సివిల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో ఘనంగా గంగమ్మ బోనాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, ధర్మారం గ్రామంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని మహిళలు డప్పు చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ఇరు గ్రామాల నాయకులు కుల సంఘ పెద్దలు, మహిళలు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ గంగపుత్ర సంఘ అధ్యక్షులు బాధ దేవరాజు, ఉపాధ్యాక్షుడు గజ్జి రాజేష్, ప్రధాన కార్యదర్శి మైరాపు వినయ్‌తో పాటు కుల సభ్యులు గజ్జి మల్లేష్, మాడసు మల్లేష్‌తో పాటు కుల సభ్యులు నాయకుడు పన్నల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## యూత్ బాస్కెట్‌బాల్ జిల్లా ఎంపిక పోటీలు

జగిత్యాల,ప్రభాతవార్త :

ఈనెల 18 సాయంత్రం 6 గంటలకు జగిత్యాల ఓల్డ్ హైస్కూల్ నందు యూత్ జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని అధ్యక్షుడు పుప్పాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి డా.వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు. ఇందులో ఎంపికైన వారు 25 నుండి 27 వరకు సూర్యాపేట నందు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు. నోట్-భర్త్ సర్టిఫికేట్, ఆధార్, పేరెంట్ ఆధార్ జిరాక్స్, ఒరిజినల్ తీసుకొని రాగలరు.

## ఈ నెల 18న జడ్పీ సర్వసభ్య సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 18న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఈ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని, సభ్యులు సకాలంలో హాజరు కావాలని, సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో పాల్గొనాలని ఆయన కోరారు.

## గొల్లపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం

### ప్రిన్సిపల్ రాజ్ కుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆసక్తిగల విద్యార్థులు ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి పాస్ అయిన వారు ఈనెల 25 లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఉచితంగా అప్లై చేసుకోవచ్చని అన్నారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసిన ధరఖాస్తులను విధిగా కళాశాలలో సమర్పించవలెనని కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి నాలుగు గ్రూపులలో ఒక్కొక్క గ్రూప్‌లో 40 సీట్లు అందుబాటులో కలవని అన్నారు. కళాశాలలో చేరే విద్యార్థులకు కేవలం ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే బోధింపబడునని ఆసక్తి గల ఎస్ఎస్సీ పూర్తి అయిన విద్యార్థిని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. అమ్మాయిలకు హాస్టల్ అధునాతన సౌకర్యాలతో కలదని స్కాలర్షిప్ సౌకర్యం అమ్మాయిలకు అబ్బాయిలకు అందరికీ ఉంటుందన్నారు. మోడల్ కళాశాలలో ఇంటర్‌తో పాటుగా ఎంసెట్, నీట్, జెఈఈ, కోచింగ్ కూడా ఇస్తున్నామని ఈ సదావకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోమని ప్రిన్సిపల్ ఇరవేణి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు ఎంతో అభినందనీయం

## దళిత బహుజనుల అణగారిన వర్గాల ఆశయాలకు పెద్దపీట

### టిఏవైఎస్, ప్రజాసంఘాల జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి ప్రపంచంలో అంబేద్కర్ ఖ్యాతిని మరింత పెంచారని టిఎవైఎస్, ప్రజాసంఘాల జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ అన్నారు. బుధవారం జగిత్యాలలోని తహశీల్‌చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి, కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పేట భాస్కర్ మాట్లాడుతూ భారతరత్న, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు రాష్ట్ర



ప్రభుత్వం ఏనలేని గౌరవాన్ని ఇచ్చిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర పరిపాలన విభాగమైన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రపంచంలో అంబేద్కర్ ఖ్యాతిని మరింత పెంచారన్నారు. అలాగే దళిత బహుజనుల అణగారిన వర్గాల ఆశయాలకు పెద్దపీట వేస్తూ సిఎం కెసిఆర్ ప్రజాహిత కార్యక్రమాల్ని చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని పేట భాస్కర్ పేర్కొన్నారు. టిఎవైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్‌కుమార్, టిపిఎస్ జెఏసి జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, టిఎవైఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, ఉపాధ్యాక్షులు ఎస్ రాజయ్య, మేడిపల్లి అధ్యక్షులు కుందారపు బాలరాజు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు మారంపల్లి అంజి, బుగ్గారం నాయకులు నక్క గంగారాం, నక్క జితేంధర్, మ్యాదాసు రాజన్న, కాశీరాం, కోరుట్ల మండల, పట్టణ అధ్యక్షులు జాగర్ల రాజయ్య, శనిగారపు రాజేష్, రాయికల్ అధ్య క్షులు బొమ్మెన ప్రకాష్, మల్లాపూర్ అధ్య క్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, సారంగాపూర్ అధ్యక్షులు మ్యాకల శేఖర్, కొడిమ్యాల అధ్యక్షులు కొత్తూర్ స్వామి, రమేష్ నాయకులు చిత్తరి ప్రభాకర్, సిద్ధి బాలరాజు, పోశమల్లు, దుమాల గంగాధర్, ఎడ్ల లక్ష్మి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిఎం కప్ క్రీడా పోటీలు

వెల్గటూర్,ప్రభాతవార్త :

వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సిఎం కప్ 2023 మండల స్థాయి క్రీడ పోటీలు బుధవారం ముగిసాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మెరుగైన క్రీడాకారులని గుర్తించి ప్రోత్స హించడానికి ప్రభుత్వం సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహించింది. అందులో భాగంగా ఈ పోటీల్లో వెల్గటూర్ ఎండపల్లి మండలం నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ పురుషుల విభాగం ఎండపల్లి, వెల్గటూర్, కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాల జట్లు, మహిళల విభాగంలో ఎండపల్లి, వెల్గటూర్ జట్లు పాల్గొన్నాయి. కబడ్డీ పురుషులకు భాగంలో



పాశిగామ, కిషన్‌రావుపేట వెల్గటూర్ జట్లు, ఖోఖో పురుషుల విభాగంలో పాశిగామ, వెల్గటూర్ జట్లు పాల్గొన్నాయి. ఈ జట్లు అన్నిటి నుంచి ఉత్తమ క్రీడా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడా జట్లు ఈనెల 22 నుంచి జిల్లా స్థాయిలో జరిగి పోటీల్లో పాల్గొననున్నారు. అథ్లెటిక్స్ 100 మీటర్ల విభాగంలో సంకెన పెల్లికి చెందిన ఎస్ రాహుల్, 400 మీటర్ల విభాగంలో వెల్గటూర్‌కు చెందిన ఎం.అరవింద్ ఎంపికయ్యారు. ఈ క్రీడా పోటీల్లో విశేష ప్రతిభ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కునమల్ల లక్ష్మి మాట్లాడుతూ సిఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ క్రీడాకారులు ప్రతిభా నైపుణ్యాలు వెలికి తీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సంజీవరావు, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి రియాజ్, వివిధ పాఠశాలల పిఈటిలు గంగాధర్, మహేష్, అశోక్, శైలజ తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## సబ్సిడి ద్వారా రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మండలంలోని వ్యవసాయ సహకార సంఘంలో సబ్సిడి ద్వారా వచ్చిన జీలుగు విత్తనాలను వ్యవసాయ విస్తరణ అధికారి గజానంద్ ఆధ్వర్యంలో రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పట్టదారు పాసుబుక్ పుస్తకం, ఆధార్ కార్డుతో వచ్చి సబ్సిడి విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. జిలుగు విత్తనాలు వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్, ముత్యంపేట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కొమ్ముల జీవన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ వెంపేట్ నర్సరెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్స్ కాటిపెల్లి ఆదిరెడ్డి, డబ్బా రమేష్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, రైతులు లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీపై అడవి పంది దాడి

### -గాయపడిన మహిళ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనికి వెళ్ళిన అదే గ్రామానికి చెందిన గుగ్లావత్ గంగుబాయిపై అడవి పంది దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఉపాధి పనికి వెళ్ళిన గంగుబాయి అక్కడ పనిమధ్యలో కాలకృత్యాలకు వెళ్లగా...ఒక్కసారి ఆకస్మాత్తుగా వచ్చిన అడవి పంది ఆమెపై దాడి చేయగా ఆమె ఆరుపులకు తోటి కూలీలొచ్చి గాయపడిన గంగుబాయిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన గంగుబాయి కాలుకు 9కుట్లు పడినట్లు ఆమె కుమారుడు ప్రకాష్ నాయక్ తెలిపారు.

## చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

### - బిపి మండల్ మనువడు సూరజ్ మండల్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని బిపి మండల్ మనువడు సూరజ్ మండల్ అన్నారు. బుధవారం ఆయన పెద్దపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో ఓబిసిలకు కుల జనగణన లెక్కించాలని, ఓబిసిలకు క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మండల్ కమీషన్‌లో చేసిన ఎనో ్న సిఫారసులను ఈ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, మండల కమీషనర్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా పెద్దపల్లికి వచ్చిన సూరజ్ మండల్‌ను బిసి సంఘం జాతీయ నాయకుడు, మున్నూరు కాపు సంఘం యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ నాయకులు కొండి సతీష్ తదితరులున్నారు.

## ఎస్సై అనిల్‌కుమార్‌ను అన్యాయంగా సస్పెండ్ చేయడం దారుణం

### -సస్పెండ్‌ను నిరసిస్తూ నేడు మల్లాపూర్ బంద్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఇటీవల జగిత్యాలలో ఆర్టీసి బస్సులో ఎస్సై అనిల్‌యాదవ్ భార్య ప్రయాణిస్తుండగా ఇంకో మహిళతో జరిగన గొడవలో పూర్తి విచారణ జరపకుండా ఎస్సైని సస్పెండ్ చేయడం చేయడం హేయమైన చర్య అని ఇట్టి చర్యను ఖండిస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో అఖిల భారత మహాసభ యాదవుల ఆధ్వర్యంలో బుధవారం భరతమాత కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. అలాగే నేడు గురువారం మల్లాపూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఇట్టి బంద్‌కు మల్లాపూర్ మండల ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల సబ్‌రెవెన్యూ అధికారి శ్రావణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల అధ్యక్షుడు గంగరాజం మాట్లాడుతూ వెంటనే ఎస్సైని విధుల్లోకి తీసుకోకుంటే అఖిల భారతీయ మహా సభ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ గౌరవాధ్యక్షుడు డా.రాజ గంగారాం, వంగ ఆశోక్‌యదవ్, బైరి రవియాదవ్, బజారు శ్రీధర్ యాదవ్, అల్లె వినోద్ యాదవ్, దానవేని మధు యాదవ్, రాజా మల్లయ్య యాదవ్, అల్లె చంద్రయ్య యాదవ , కంటే నరేష్‌యాదవ్, హరికంటి గంగ మల్లయ్య యాదవ్, జాలరెడ్డి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుంది

### -ఎంపిపి మారు సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఇటీవల జరిగిన సిఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను బుధవారం ఎంపిపి మారుసాయిరెడ్డి అందజేశారు. కాగా కబడ్డీ పోటీల్లో విన్నర్‌గా ఎఎస్ఆర్ తండా, రన్నర్‌గా బండలింగాపూర్ గ్రామం, వాలీబాల్ పోటీల్లో విన్నర్‌గా ఎఎస్ఆర్ తండా, రన్నర్‌గా సత్తెక్కపల్లి గ్రామం, ఖోఖో పోటీల్లో విన్నర్‌గా వెంపేట్ గ్రామం, రన్నర్‌గా ఎఎస్ఆర్ తండా, అథ్లెటిక్స్ పోటీల్లో (100మీ మహిళలు) ప్రథమ స్థానంలో టి.రచన (వెల్లుల్ల) ద్వితీయ స్థానంలో జి.పూజిత (వెల్లుల్ల), అథ్లెటిక్స్ పోటీల్లో (100మీ పురుషులు) ప్రథమస్థానంలో జి.తిరుపతి (ఎఎస్ఆర్ తండా), ద్వితీయ స్థానంలో డి.ఆరవింద్ (వెల్లుల్ల), అథ్లెటిక్స్ పోటీల్లో (400మీ మహిళలు) ప్రథమస్థానంలో టి.రచన (వెల్లుల్ల), ద్వితీయ స్థానంలో జి.పూజిత (వెల్లుల్ల), అథ్లెటిక్స్ పోటీల్లో (400మీ పురుషులు) ప్రథమ స్థానంలో జి.తిరుపతి (ఎఎస్ఆర్ తండా), ద్వితీయ స్థానంలో డి.అరవింద్ (వెల్లుల్ల)లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, సర్పంచ్ గూడూరి రజిని తిరుపతి, పిఈటిలు కొమురయ్య, జ్ఞానేశ్వర్, రవి, శ్రీలత, పంచాయితీ కార్యదర్శి ఆశోక్, పాల్గొనా ్నరు.

## బీభత్సం సృష్టించిన దొంగలు

### - పలు ఇళ్లల్లో చోరీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దొంగలు బీభత్సవం సృష్టించారు. బుధవారం వేకువజామునే దొంగలు జిల్లా కేంద్రంలోని పలు ఏరియాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. చీకురాయి రోడ్డు, నారాయణస్వామి నగర్‌లోని పలు ఇళ్లల్లో చొరబడి బంగారం, వెండి, నగదు అపహరించుకెళ్లారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ మహేందర్‌లు సంఘటన స్థలాలను పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు. ఫింగర్ ప్రింట్ నిపుణుల ద్వారా చోరీకి గురైన ఇళ్లల్లో వేలి ముద్రలను సేకరిస్తున్నారు. వేసవిలో ఊళ్లకు వెళ్లే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులు ఇండ్లలో ఉంచుకోకూడదని, ఊరికి వెళ్లే సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సిఐ ప్రదీప్ కుమార్ అన్నారు.

## మెట్‌పల్లిలో ప్రశాంతంగా బంద్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్‌కుమార్ సస్పెండ్‌ను నిరసిస్తూ బుధవారం నిర్వహించిన మెట్‌పల్లి బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని వర్తక, వాణిజ్య, జువెల్లరీ తదితర షాపులను స్వచ్ఛందంగా మూసివేసి బంద్ పాటించారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎస్సై అనిల్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు.

## జూనియర్ న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేయాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులకు హెల్త్‌కార్డులు అందజేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు న్యాయవాది అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్‌ను, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను బుధవారం మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ట్విటర్ వేదిక ద్వారా బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ కార్డుల పరిమితి రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు పెంచాలని, కుటుంబ సభ్యులందరికి హెల్త్ కార్డు వరి ్తంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవాలని కోరారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ చేసిన ఎంపిటిసి మల్లేషం

ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ క్రికెట్ టీమ్‌కు బుధవారం టీషర్టులు బహుకరించిన రాజారాంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేషం.కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ క్రీడలను అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కావున క్రీడాకారులు ఆటలాడి ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడానికి క్రికెట్ ఆటలు చాలా దోహదపడుతాయని కావున రాజారాంపల్లి క్రికెట్ టీం జిల్లాలో ప్రతి టోర్నమెంట్లో పాల్గొని విజయం సాధించాలని రాజారాంపల్లి ఎంపిటిసి ఆకాంక్షించారు.



# యారన్ సబ్సిడి 10 రోజుల్లో అందించాలి

**సిఐటియు పవర్‌లూం యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పవర్‌లూం కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడి 10 రోజుల్లో అందించాలిని లేకుంటే నిరహార దీక్షలు చేపడుతాం అని సిఐటియు పవర్‌లూం యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. బుధవారం చేనేత జౌళి శాఖ కార్యాయలం ఎదుట సబ్సిడి అందించాలని సిఐటియు అధ్వర్యంలో ధర్నా న్విహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ వర్కర్‌టు ఓనర్ పథకాన్ని కాలయాపన చేయకుండా వెంటనే కార్మికులను అందించడంలో భాగంగా కార్మికుల ఎంపిక ప్రకియను ప్రారంభించాలని సిఐటియు పవర్‌లూం యూనియన్ అద్వర్యంలో వినతి పత్రలు ధర్నాలు నిర్వహించడం జరిగిందన్నారు. 2023 బతుకమ్మ చీరల ఉత్పత్తి ప్రారంభము అయినప్పటికి కూడా ఇంత వరకు 2019 సంవత్సరానికి సంబంధించిన సబ్సిడి డబ్బులు మాత్రమే కార్మికులకు అందించడం జరిగిందన్నారు. 2020 నుండి 22 వరకు 3 సంవత్సరాల సబ్సిడి డబ్బులు కార్మికులకు పెండింగ్ ఉన్నవని అన్నారు. పది రోజుల్లో సబ్సిడి అందించకుంటే నిరహార దీక్షలు చేపడుతం అని తెలిపారు. మంత్రి కేటిఆర్ పవర్‌లూం కార్మికులకు యజమానులుగా మారుస్తామని హామి వర్కర్ టూ ఓనర్ పథకం ద్వారా కార్మికులకు యజమానులు చేయడం లేదని అన్నారు. వర్కర్‌టు ఓనర్ పథకానికి సంబందించిన లబ్ధిదారుల ఎంపిక కొరకు అప్లికేషన్ తీసుకొని కార్మికులకు అందించాలని అన్నారు. ఈ ధర్నాల సిఐటియు జిల్ల నాయకులు మోర అజయ్, నక్క దేవదాస్, రమేష్, చంద్రకాంత్, సురేష్, శంకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**
**- 9వార్డులో కంటి వెలుగు శిభిరం ప్రారంభం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 9వార్డులో కంటి వెలుగు శిభిరం బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు . ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తు, అరోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేస్తుందని అన్నారు. అన్ని జిల్లల ప్రజల ఆరోగ్యం కోరకు మెడికల్ కాలేజిలు, డయోగ్నాస్టిక్ కేంద్రాలు నర్సింగ్ కాలేజిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు కంటి వెలుగు శిభిరాలు ఏర్పాటు చేస్తు అన్ని వార్డులలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తు ఉచితంగా మందులు, అద్దలు అందజేయడం జరుగుతుందని అన్నారు. వార్డులో 7రోజుల పాటు పరీక్షలు నిర్వహించబడుతాయిన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ సత్యనారయణ, శ్రీనివాస్, రెడ్డి నాయక్, అగ్గిరాములు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

చందుర్తి, ప్రభాతవార్త :



యువత క్రీడల్లో మరింత రాణించాలని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్, రుద్రంగి ఎంపీపీ గంగం స వ్వరూప, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా ముగింపు పోటీల్లో ఎంపీపీ జడ్పీటీసీలు పాల్గొని విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో మరింత రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు ప్రతిభను ప్రపంచానికి తెలియపరచాలనేఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. యువత క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చదువుతో పాటు యువత క్రీడల్లో రాణించి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. యువత చెడు వ్యసనాలకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రవీందర్, శంకర్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంగం మహేష్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు మంచె రాజేశం, బైరగోని రమేష్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, ప్రధానోపాధ్యాయులు, అంబటి శంకర్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు. చందుర్తిలో క్రీడ విజేతలకు జడ్పీటీసీ నాగం కుమార్ సొంత డబ్బులతో షీల్డ్‌లు ప్రదానం చేశారు.

# సత్తె పీరీల దర్గాకు తరలిన ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు

**- గ్రామంలో ట్రాక్టర్లతో ఊరేగింపు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామ సమ్మక్క, సారమ్మ ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు సత్తె పీరీల దర్గాకు బుధవారం తరలివెళ్లారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు దర్గా వద్ద మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త రవీందర్ మాట్లాడుతూ వర్షాలు సమృద్దిగా కురిసి, పాడి, పంటలు బాగా పండాలని, గ్రామస్తులు అందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని దర్గాను దర్శించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త రవీందర్, ఉపాధ్యక్షుడు వంగ విఠల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల కిషన్, క్యాషియర్ ఎర్ర బాబు, అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో కార్మికశాఖ, కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ క్యాంప్ వారి ఆధ్వర ంలో మేడేలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్‌ను కార్మికులక ఒసం ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ కార్మిక సోదరులకు 50 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం సంతోషకరమని అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, మండల జాగృతి అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, ఆనందం, మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల కరుణాకర్, అంకారపు మహేష్, కార్మికులు, గ్రామస్తులుపాల్గొన్నారు.




# రంగినేని ట్రస్ట్ అధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్లు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రంగినేని ట్రస్ట్ అధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని రంగినేని ట్రస్ట్ నిర్వహకులు నవీన్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో రంగినేని ట్రస్ట్ చైర్మన్ నవీన్ మాట్లాడుతూ ట్రస్ట్ అధ్వర్యంలో 6నుండి 10వ తరగతి వరకు ఉచిత ఇంగ్లీష్ మీడియంలో క్లాస్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అన్ని మతల అనాథ పిల్లలకు ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ట్రస్ట్‌లో భోజన వసతి సదుపాయలు, యూనిపాం, బుక్స్, అందించడబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో మడుపు ముత్యం రెడ్డి, గాజుల ప్రతాప్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్ట, జీలుగు సాగుతో అధిక లాభాలు

కోనరావుపేట, ప్రభాతవార్త

పచ్చిరొట్ట, జీలుగు సాగు చేస్త భూ సారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ సూచించారు. బుధవారం కోనరావుపేట మండల రైతు వేధికలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడి విత్తనాల్లో భాగంగా జిలుగులు పీఏసిఎస్ కోనరావుపేట, కొలనూర్, డీసీఎంఎస్ మంగళపల్లి, ఏఆర్‌ఎస్‌కే నిజామాబాద్ గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అసరమైనా రైతులు జిలుగులు పొంది, సద్వినియోగం చేసుకోవాలని వెంట్రావమ్మ పేర్కొన్నారు. ఇక్కడ ఏఈవోలు నరేష్, పద్మ, రమేషన, సహజ, స్రవంతిలు ఉన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

కోనరావుపేట, ప్రభావార్త



కోనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల)లో బుధవారం కంటి వెలుగు శిబిరం ప్రారంభించినట్లు సర్పంచ్ గోపు పర్శరాము తెలిపారు. స్థానిక పాఠశాల అవరణలో నిర్వహించిన ఈ కంటి వెలుగు శిబిరంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసరమైనా వారికి పరీక్షలు చేసి, అద్దాలతో పాటు మందులను అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండ రవి, కార్యదర్శి కరుణాకర్, వార్డు సభ్యులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలిసెట్

వేములవాడ, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 8 పరీక్షా కేంద్రాలలో పాలిసెట్ -2023 పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా సమన్వయకర్త డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు. పాలిసెట్‌కు మొత్తం 1982 మంది అభ్యర్థులకు గాను 1859 మంది హాజరయ్యారని, బాలురు 943 మందికి గాను 887 మంది, బాలికలు 1039 మందికి గాను 972 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి.రాజగోపాల్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి.ప్రభాకరచారి, సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేక పరిశీలకులు బి.సతీష్‌కుమార్, రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖల ప్రత్యేక తనిఖీ అధికారులు పి.మనోజ్‌కుమార్, పి.తిరుపతి, యం.రఘుపతి, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

# సింహంపైనే నేతల దృష్టి ?

**- రామగుండంలో కీలకం కానున్న గుర్తు**

**- ప్రముఖులందరూ సింహం నేతతో టచ్‌లోనే ఉన్న వైనం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తు ఈసారి అత్యంత కీలకం కానున్నది. ప్రస్తుతం ఏ నాయకుడు ఏ రాజకీయ పార్టీలో ఏ హోదాలో కొనసాగుతున్నప్పటికీ అందరి దృష్టి సింహం గుర్తుపైనే ఉందని చెప్పవచ్చు. ఎందుకంటే ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎవ్వరికీ తెలియదు కానీ సింహం గుర్తు అలంటే రామగుండం నియోజక వర్గంలో తెలియని వారు లేరు. మరో మాటలో చెప్పాలంటే రామగుండంలో సింహం గుర్తుకు ఓటు బ్యాంక్ కూడా ఉంది. ఇక్కడ అసెంబ్లీ, జడ్పిటిసి, కార్పొరేషన్ ఎన్నికలలో సింహం గుర్తు పోటీలలో పాల్గొని అధికంగా ఓట్లు పొందిన ఉధంతాలు ఉన్నాయి. 2014లో మొదటిసారి కోరుకంటి చందర్ సింహం గుర్తుపై పోటీ చేసి దాదాపుగా 35వేల ఓట్లు సాధించి తృటిలో విజయానికి దూరమయ్యాడు. ఆ తరువాత జరిగిన 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో రెండవ సారి ఆల్ ఇంఇయా పార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసి 64వేల ఓట్లు సాధించి, సుమారు 25వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో సింహం గుర్తు హమవా పెరిగింది. ఆ తరువాత ఏడాది కాలంలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఇక్కడ టిఆర్ఎస్-బిఆర్ఎస్ టికెట్ రాని చాలా మంది సింహం గుర్తును ఆశ్రయించారు. అప్పుడు కూడా రామగుండం నగర పాలక సంస్థలో తొమ్మిది మంది కార్పొరేటర్లు విజయం సాధించారు. దీంతో సింహం గుర్తు ప్రభావం మరింత పెరిగింది. సింహం గుర్తుకు ఉన్న విశ్వసీయత, నమ్మకం ఒక గెలుపు గుర్రాన్ని దూరం చేసుకోవడానికి ఒక దశలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా ఒక రేంజ్‌లో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సారి జరిగే ఎన్నికలలో సింహం గుర్తు మరో అభ్యర్థికి పోనివ్వకుండా ఆపుకునే ప్రయత్నాలు కూడా సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పార్టీలో ఏర్పడిన కొన్ని ప్రతికూల పరిస్థితులు కూడా అడ్డంకులు ఏర్పడితే ఆయనకు తనదైన శైలిలో సింహం గుర్తు ఉందనే ధీమా ఉన్నట్లుగా సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. రాజకీయాలలో అనుకోని పరిస్థితులు ఏర్పడితే తనకు తోడుగా సింహం గుర్తు ఉందన్న ధీమాలో ఉంటూనే సింహం పార్టీ నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇక ఈసారి సింహం గుర్తు కోసం మరో ఇద్దరు, ముగ్గురు నేతలు వరుగులు తీస్తున్నట్లు కూడా అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది. ఇందులో ఒకరైతే ప్రముఖ నాయకుడు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సదరు నాయకుడు సింహం గుర్తుపై గెలిచిన అభ్యర్థి మీద ఉన్న అసంతృప్తి ఏమైనా ఇటువైపు పడుతుందా అని కూడా ఆలోచనలు, భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మరోవైపు వారి వారి పార్టీలలోనే టికెట్ కోసం ప్రనయత్నాలు చేస్తూనే మరో ప్రముఖ నాయకుడు, నాయకురాలు ? కూడా సింహం గుర్తు కావాలన ఇవోటీ పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఈ సారి రామగుండంలో త్రిముఖ పోటీ మాత్రమే కాకుండా నాలుగు స్తంభాల ఆట సాగుతుందని ఈ నలుగురు కూడా ఆశా మాషిగా ఏమి ఉండరని, నలుగురు నాలుగు గెలుపు గుర్రాలుగా గుర్తింపు పొందిన వారేనన్న వాధనలు వస్తున్నాయి.

# మత్స్య సహకార సంఘాల చైర్మన్‌గా పిట్టల రవీందర్ నియామకం

**- హర్షం ప్రకటించిన జర్నలిస్టులు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారులు పిట్టల రవీందర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల కాలంగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన సీనియర్ జర్నలిస్టు పిట్టల రవీందర్‌ను మత్స్య శాఖ చైర్మన్‌గా నియమించడం పట్ల పలువురు జర్నలిస్టులు హర్షం ప్రకటించారు. రవీందర్ జర్నలిస్టుగా కరీంనగర్ కేంద్రంగా ఆకాలంలో వెలువడ్డ జీవగడ్డ సాయంకాలం దినపత్రిక నుంచి గోదావరిఖని కేంద్రంగా ప్రారంభమైన ఆయన విలేఖరి ప్రస్తానం రాష్ట్ర స్థాయిలో ప్రముఖ జర్నలిస్టుగా కొనసాగుతుంది. ఆ తరువాత రాష్ట్ర స్థాయి ప్రభుత్వ దిన పత్రికలలో వివిధ హోదాలలో ప్రముఖ బాధ్యతలు నిర్వహించారు. జర్నలిస్టుగా వృత్తిలో రాణించాడు. దేవులపల్లి అమర్ లాంటి సీనియర్ జర్నలిస్టుల ప్రోత్సాహంతో ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వరంగల్ కేంద్రంలో, వార్త దినపత్రికలో నిజామాబాద్ బ్యూరో రిపోర్టర్‌గా పని చేశారు. ఆ తరువాత కాలంలో 1999 ఆ ప్రాంతంలో తానే ఒక చర్చ అనే పత్రికను స్థాపించాడు. సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో ఆ రోజులలో తన పరిధికి మించిన భారాన్ని, బాధ్యతను భుజాలపై వేసుకొని కోల్‌బెల్ట్ ఏరియా ప్రాంతానికి పత్రికను అందజేశారు. ఎన్ని సమస్యలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాడు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి తనవంతు బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శిగా ఉద్యమంలో తనదైన శైలి ఉద్యమానికి ఊపిరి పోసి ఉద్యమ బిడ్డగా ముందుకు నడుస్తూ సహచరులను ప్రోత్సహించారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ పోరాటాలలో ఆయన అలుపెరగని పాత్రను పోషించాడు. ఒక జర్నలిస్టుగా, ఒక ఉద్యమకారుడిగా విజయాలు సాధించి ఆయనకు జర్నలిస్టులు మిత్రులు నిజంగా అభినందనలు తెలిపారు. ఆయనకు ఒక సువర్ణ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ఉద్యమ నేత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నిజంగా జర్నలిస్టులు హాట్సప్ చెప్పాలిందే. జై పిట్టల రవీందర్... జై తెలంగాణ.

# జాతీయ రహదారిలో భూములో కోల్పోతున్న రైతులందరికీ సత్వరమే చెల్లింపులు పూర్తి చేయాలి

**- జగిత్యాల్ టూ కరీంనగర్ పరిధిలో 47.67 హెక్టార్లకు 3డి వీలైనంత తొందరలో పబ్లిష్ చేయాలి**


**- అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్ లాల్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** వరంగల్ నుండి కరీంనగర్ సెక్షన్ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులందరికీ సత్వరమే చెల్లింపులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా భూ సేకరణ గురించి ఆర్‌డిఓలు, ఎన్‌హెచ్ఏఐ, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బిఈ లతో వరంగల్ టూ కరీంనగర్, జగిత్యాల్ టు కరీంనగర్ భూసేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ టూ కరీంనగర్ సెక్షన్ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులందరికి సత్వరమే చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు. టైటిల్ వివాదం, కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన చెల్లింపులను కోర్టులో డిపాజిట్ చేయవలసిందిగా సూచించారు. జగిత్యాల్ టూ కరీంనగర్ సెక్షన్ పరిధిలో 3జీ పబ్లిష్ అయిన గ్రామాలలో త్వరగా సంబంధిత శాఖల నుంచి స్ట్రక్చర్ ఎస్టిమేట్స్ తెప్పించుకొని అవార్డులు పాస్ చేయవలసిందిగా ఆదేశించారు. జగిత్యాల్ టూ కరీంనగర్ సెక్షన్‌లో ఇంకా 47.67 హెక్టార్లకు 3డి పబ్లిష్ చేయవలసి ఉన్నందున వీలైనంత త్వరగా 3డి ప్రతిపాదనలను ప్రాజెక్ట్ డైరెక్టర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు పంపవలసిందిగా కరీంనగర్ ఆర్‌డిఓను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్, హుజరాబాద్ ఆర్ డిఓలు ఆనంద్‌కుమార్, హరిసింగ్, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బిఈఈలు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలి


**- మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ప్రజలు తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేర్వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు బుధవారం పర్యటించి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు అనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, సిఈఒ గంగారాణి, ఆర్‌పి గీత, నజియా, ఆకుల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసేంత వరకు పోరాటం చేస్తాం

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో బుధవారం వడ్లకొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వివరించి, వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఉన్న ఐకెపి కేంద్రాలలో రైతులు వడ్లు పోసి నెల రోజులు అయిన కొనుగోలు చేయడం లేదని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం వడ్లల్లో తేమ శాతం వచ్చిన కూడా కొనుగోలు విషయంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతులను పట్టించుకోకుండా రైతులను మభ్య పెడుతూ వడ్లుకొనుగోలు విషయంలో ఇబ్బందులు పడెతున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన పంటను వెనువెంటనే కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఇ ంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నూగిల్ల మల్లయ్య, ఆరె సంతోష్, భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, గన్నమనేని తిరుపతి రావు, మెండే రవి, దమ్మంవేని శ్రీనివాస్, నీలి సతీష్, పిడుగు శ్రీధర్, అనుమల శ్రీనివాస్, సమ్మయ్య, బోయిని సది, అయిలయ్య తదితరులున్నారు.



# ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతను కలిసిన మాజీ పోలీస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్తం** శభాష్ లక్ష్మి నర్సయ్య... తెలంగాణ కోసం విలువైన పోలీస్ ఉద్యోగాన్ని వదులుకోవమే కాకుండా... ప్రనజాసేవలో చాలా చురుకుగా పాల్గొంటున్నందుకు ఆనందంగా ఉంది... అంటూ పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని గోదావరిఖనికి చెందిన సామాజిక వేత్త, దళిత రత్న అవార్డు గ్రహిత దేవీ లక్ష్మినర్సయ్యను మెచ్చుకున్నారు. మంథనిలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన బిపి మండల్ విగ్రహావిష్కరణకు వచ్చిన ఎంపీ వెంకటేష్ నేతకానిని రామగిరి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. అప్పుడు పోలీసు ఉద్యోగంలో అందించిన సేవలను గుర్తు చేసుకొని లక్ష్మినర్సయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో ఇష్టపడి కలలు కని పట్టుబట్టి సాధించుకున్న ఇష్టమైన పోలీసు ఉద్యోగాన్ని కూడా తెలంగాణ రాష్ట్రం కోసం వదులుకునే వారు చాలా అరుదుగా ఉంటారని, అలాంటి వారిలో ఒకరు లక్ష్మి నర్సయ్య అని కొనియాడారు. తనతో కలిసి పోలీసు శాఖలో పని చేసిన సందర్భంను గుర్తు చేసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పోలీసు శాఖలోనే కాకుండా ప్రజాసేవలో కూడా మంచి పేరు తెచ్చుకున్నందుకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు.

# గంజాయి.. ఎంజాయి

**- పట్టణాల నుంచి పల్లెలకు పాకిన వైనం - గంజాయితో చిత్తు అవుతున్న యువత**
**- పట్టించుకోని తల్లిదండ్రులు - జీవితాలను నాశనం చేసుకుంటున్న యువత**
**- నాగారం గంజాయి పట్టివేత - పోలీసుల అదుపులో యువకులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** గంజాయి వాడకం పట్టణాల నుంచి పల్లెలకు పాకింది. పట్టణాల కల్చర్‌కు పల్లెల యువత ఆకర్షితులై, గంజాయి వాడకంతో వారి బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గంజాయి వాడకం ప్రస్తుతం ఫ్యాషన్‌గా తయారైంది. యువత చెడు వ్యవసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో ప్రతి గ్రామంలో గంజాయి వాడకం ఎక్కువైంది. రాత్రి పూట అయితే చాలు గ్రామ శివారుల్లో యువత గంజాయి తీసుకుంటున్నారు. వీరికి హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్‌ల నుంచి గంజాయి ఎక్కువగా రవాణా అవుతున్నట్లు సమాచారం. పోలీసులు ఎంత నిఘా పెట్టినప్పటికి గంజాయి రవాణాను అరికట్టలేకపోతున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, అన్ని గ్రామాల్లో గంజాయి తీసుకుంటూ యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కాగా గ్రామాలకు గంజాయి సరఫరా కాకుండా పోలీసులు ఎంత నిఘా ఏర్పాటు చేసినప్పటికి, యువత కొత్త కొత్త మార్గాలను ఎంచుకోని, గంజాయిని గ్రామాల్లో సరఫరా చేస్తున్నారు. తక్కువ ధరలో ఎక్కువగా మత్తు ఇవ్వడంతో, యువత గంజాయి వైపు ఆసక్తి చూపుతున్నారు.ఇతర ప్రాంతాల నుంచి గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని గ్రామాల్లో విక్రయిస్తూ, పలువురు సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో నిజామాబాద్ జిల్లా నుంచి మండలానికి గంజాయి రవాణా చేస్తున్న సమయంలో పోలీసులు కిలోలు పట్టుకున్నారు. ఈ మధ్య కాలంలో ప్రతి గ్రామంలో గంజాయి వాడకం ఎక్కువగా కావడంతో యువత పై ఎక్కువగా నిఘా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నాగారంలో 2 కిలోల గంజాయి ఉన్నట్లు పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి, గంజాయితో పాటు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు సుద్దాల, వట్టిమల్ల గ్రామాల యువకులను సైతం అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు సమాచారం. కాగా గంజాయి వాడకంతో యువత చెడిపోవడమే కాకుండా అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. గంజాయి తీసుకునేందుకు చిన్న చిన్న దొంగతనాలకు యువకులు పాల్పడడం ఆందోళన కల్గించే విషయం. అదేవిధంగా మండల శివారు గ్రామాల్లో కూడా గంజాయి వాడకం పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. ఏది ఏమైనా యువత చెడు వ్యవసానలకు పాల్పడకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తొమ్మిదేళ్లుగా అరిగోస పడుతున్న పట్టించుకోని సర్కారు

**- డీలర్లకు కనీస వేతనం రూ.30వేలు చెల్లించాలి**
**- డిమాండ్లు అంగీకరించకుంటే సమ్మె తప్పదు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బంగారు తలెంగాణలో రేషన్ డీలర్లు తొమ్మిదేళ్లుగా అరిగోస పడుతున్న కెసిఆర్ సర్కారు స్పందించకపోవడం బాధాకరమని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ డీలర్లకు రూ.30వేల కనీస వేతనం ఇస్తామని 2014 ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న ప్రభుత్వం తమతో చర్చలు జరుపనున్నట్లు తెలిపిన ఆయన, జూన్ 5లోగా ఈ విషయాన్ని తేల్చకపోతే సమ్మె అనివార్యమవుతుందని స్పష్టం చేశారు. దీంతో పాటు రేషన్ డీలర్లకు ఆరోగ్య భద్రత, ఇన్సూరెన్స్, బియ్యం తూకంలో లోటు పాట్లు వంటి అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులకు సమ్మెకు సంబంధించి మెమోరండం సమర్పించినట్లు వివరించారు. వస్తే వేతనం, పోతే రేషన్ షాపు పేరుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కోరుతామని అన్నారు. ఉద్యమంలో రేషన్ డీలర్లు కూడా తమవంతు సహకారం అందించినప్పటికీ తమపై కక్ష్య సాధింపులు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు, నాయకులు జయప్రద, రాజన్న, ప్రభంజన్ రెడ్డి, రాజేశం, ప్రభాకర్, చరణ్ గౌడ్, తిరుపతమ్మ, స్వామి, కొమురయ్య గౌడ్, తిరుపతి గౌడ్, రాజేశం, రమేష్ తదితరులున్నారు.

# వేములవాడలో భగీరథ నీళ్లకు బిల్లులు వసూల్ చేయడం సిగ్గుచేటు




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడలో భగీరథ నీళ్లకు బిల్లులు వసూల్ చేయడం సిగ్గుచేటు అని కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీల్లు ప్రతి ఇంటికి ఉచితంగా సరఫరా చేస్తానని 2016లో ప్రారంభించింది. వేములవాడలో ఈ పథకం పూర్తి కానప్పటికీ కొన్ని ప్రాంతాలకు నీళ్లు సరఫరా చేస్తోంది. మిషన్ భగీరథ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో కొన్ని ప్రాంతాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వడం లేదు. మిషన్ భగీరథ నీల్లు ప్రతిరోజు సరఫరా చేయకుండా రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు వదులుతున్నారు. అవికూడా మురికిగా ఉండడం దుర్గంధమైన వాసన వస్తోంది. మిషన్ భగీరథ నీళ్లు ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం చెప్పడం ద్వారా ప్రతి ఇంటికి కనెక్షన్ పెట్టుకున్నారు. వేములవాడలో ఇప్పుడు మున్సిపాలిటీ సిబ్బంది బిల్లు బుక్కు పట్టుకొని నీళ్ల బిల్లులు వసూలు చేయడ సిగ్గుచేటుగా ఉందని ప్రజలు తలలు పట్టుకున్నారని పేర్కొన్నారు. ఒక్కో కనెక్షన్‌కి నెలకు వంద రూపాయలు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఎలా ఉందో తెలుస్తోందన్నారు. ప్రజలకు ఉచితంగా మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నామని ఓవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు బిల్లులు వసూలు కచేయడం దారుణమన్నారు. ప్రజలకు మెరుగైన నీటిని అందించకుండా ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం లేకున్నా రంగు మారిన నీళ్లకు ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడం అత్యంత బాధాకరమన్నారు. రషీద్‌పై ఎలాంటి నల్లా కనెక్షన్ నెంబర్ లేకుండా వసూలు చేస్తున్న డబ్బులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కంచర్లలో కార్డన్ సెర్చ్

**వీర్నపల్లి, ప్రభాతవార్త:** వీర్నపల్లి మండలం కంచర్ల వడ్డెరకాలనీలో బుధవారం పోలీసు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. డీఎస్పీ రవికుమార్ నేతృత్వతంలో 60 మంది సబ్బందితో కలిసి ఇంటింటికి సోదాలను నిర్వహించారు. తనిఖీల్లో ఒక ట్రాక్టర్‌తోపాటు, 46 ద్విచక్రవాహనాలను పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. దుండుగుల నర్సయ్య, శివరాత్రి రమ ఇంట్లో దాచిన దుప్పి కొమ్ములు, వన్యప్రాణులను వేటాడే ఉచ్చులను స్వాధీనం చేసుకున్నామన్నారు. పత్రి ఒక్కరు శాంతిభధ్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. నేరాల నిర్మూలనకు కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల భధ్రతే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యువత చెడు మార్గంలో నడిచి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో సీఐ మోగిలి, ఎస్సై నవత, శేఖర్, మహేష్, రాకేష్, ఆర్ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొనారు.

# ఓసిపి 3లో డీజిల్ బోజర్ నుంచి చెలరేగిన మంటలు

**- పాక్షికంగా కాలిన డీజిల్ బోజర్ - చాకచక్యంగా తప్పించుకున్న డ్రైవర్**




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఓసిపి 3లో బుధవారం ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న నెంబర్ 10 డీజిల్ బోజర్ యంత్రం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డీజిల్ బోజర్ డ్రైవర్ దీటి మల్లయ్య చాకచక్యంగా తప్పించుకున్నారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. వెంటనే అక్కడి అధికారులు అప్రమత్తమై వాటర్ ట్యాంకర్లతో మంటలను నియంత్రించారు. అయితే డీజిల్ బోజర్ పాక్షికంగా కాలిపోవడంతో సుమారు 20లక్షల వరకు నష్టం వాటిల్లినట్లుగా తెలుస్తోంది. ఎండల తీవ్రత దృష్ట్యా యంత్రాలు, కార్మికుల రక్షణపై సింగరేణి యాజమాన్యం ఆలోచించాలని టిబిజికెఎస్ ఒకవైపు కోరుతున్న యాజమాన్యం లెక్క చేయకుండా పనులు చేయించడం మూలంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోజర్‌పై పని చేస్తున్న కార్మికుడు అప్రమత్తమై చాకచక్యంగా తప్పించుకొని అధికారులను అప్రమత్తం చేయడంతోనే పెను ప్రమాదం తప్పిందని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని సంఘటన స్థలాన్ని ఆయన పనరిశీలించి అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం డ్యూటీ సమయాలను తగ్గించి, కార్మికులను రక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోడుతామని ఆయన హెచ్చరించారు.


# జిడికె 11వ గనిని సందర్శించిన డిడిఎంఎస్ ఎలక్ట్రికల్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిని డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ దిలీప్ కుమార్ బుధవారం సందర్శించారు. గని ఏజంట్ కార్యాలయంలో గని ప్లాన్‌ను పరిశీలించారు. అనంతరం 1వ సీమ్ 31వ లెవెల్ చైర్ లిఫ్ట్ సిస్టమ్‌ను, జిఎంటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన చర్యల గురించి తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎస్.రామ్మూర్తి, గని ఏజంట్ శ్రీనివాస్, గని మెనేజర్ ఎ.నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఫిట్ ఇంజనీర్ ఎం.రాజబాబు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ బి.హరీష్ తదితరులున్నారు.

# ఓసిపి 1ను సందర్శించిన డిఎంఎస్ మెకానికల్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేని ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను డిఎంఎస్ మెకానికల్ సుధీర్ జీ బైసారే బుధవారం సందర్శించారు. ఓసిపి 1లో నడుస్తున్న భారీ యంత్రాలను ఆయన పరిశీలించారు. అలాగే యంత్రాలపై ఆపరేటర్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆంటీ కొల్లిషన్ ఏర్పాట్లను ఆయన పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ఆర్జీ 3 ఏరియా ఇంజనీర్ ఎలీషా, ఏరియా రక్షణాధికారి వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మెనేజర్ ఉదయ్ హరిజన్, ఇతర అధికారులు తదితరులున్నారు.



# సిఎం కప్పు విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గత మూడు రోజులుగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన చీఫ్ మినిస్టర్స్ కప్పు 2023 ముగింపు వెడుకలు ఘనంగా నిర్వహించారు. విజేతలకు సర్టిపికెట్ల ప్రధానోత్సవం జడ్పీహెచ్ బాలుర చొప్పదండి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ట్రైని కలెక్టర్, ఆర్‌డిఓ శ్రీ లెనిన్ టొప్పో ముఖ్య అథితిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపిపి చిలుక రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఆటల పోటీలు యువతకు పాఠశాల స్థాయి విద్యార్థులకు ఎంతో ఉపయోగమని వారికి వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగమని తెలిపారు. దీనిలో గెలుపొందిన విజేతలకు జిల్లా స్థాయిలో క్రీడల పోటీలో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. అందులో రాణించి రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని అన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు పేరు పేరున శుభాభివందనాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని అధికారులు శ్రద్ధతో నిర్వహించి విద్యార్థులు యువతను పాల్గొనేలా చేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలిచిన యువతకు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అధ్యక్షులు, ట్రైని కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజగోపాల్, తహసీల్దార్ అంబటి రజిత, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, నెహ్రు యువకేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్, మండల కార్యాలయ సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరు మార్చుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తా..

## - సర్వసభ్య సమావేశంలోశ్రీరాం మధుకర్

**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని అధికారుల తీరుపై మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధుకర్ అగ్రహం వ్యక్తం చేశారు. సభకు హాజరు కాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓ మల్హోత్రకు సూచించారు. తీరు మార్చుకోవాలని అన్నారు. మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సమస్యలు చర్చించడానికి ప్రజా ప్రతినిధులు బిప్పించుకున్నారని అన్నారు. సమాధానం చేప్పాల్సిన అధికారులు లేకపోవడం సభ విస్మయానికి గురైందని, మరోవారం రోజుల్లో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపిపిని కోరగా దానికి అంగికరించారు. వడ్ల కొనుగోలులో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని మల్లాపూర్ ఎంపిటిసి డిమాండ్ చేశారు. గత సమా వేశంలో సమస్యలు తీర్చకుండా దాటావేయడం ఏమిటాని గంగాధర సర్పంచ్మడ్లపల్లి గంగాధర్‌ను ప్రశ్నించారు. మిషన్ భగీరథ, హరితహారం, విద్యుత్ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కాలయాపన కోసమే జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారంటూ సభ్యులు ధ్వజమేత్తారు. కాసేపు సభ గందరగోళంగా మారింది. ఈ జీఎస్ ద్వారా చెపట్టిన పనులకు సంవత్సరాలు గడిచిన నిధులు రావడం లేదని సభ్యులు లక్ష్మిదేవిపల్లి సర్పంచ్ విజయలక్ష్మి నిలదీశారు. భూమి లేకున్న మొక్కలు ఎలా నాటు తామని ప్రభు త్వ భూమిని చూపాలని డిమాండ్ చేశారు. దండం పెడుతా హర్టికల్చర్ అధికారిని చూపించండని వెంకట యపల్లి సర్పంచ్ మేఘరాజ్ అనడంతో సభలో నవ్వుకున్నారు. అకాల వర్షానికి టమాట పంట నష్టం జరిగితే కనీసం సర్వే చేయా లని అన్నారు. మండల వైఎస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, ఐసిడిఎస్ రమాదేవి, రైతు సంఘం అధ్యక్షులు పుల్కం గంగన్న, ఎంఈఓ వేణు కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవనశైలిలో మార్పులతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించడానికి వ్యక్తిగత,సామూహిక చొరవ అవసరమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష,అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మాధురి,ఏవో నాగార్జున పోల్యూషన్ కంట్రోల్ బోర్డు సహాయ సైంటిస్ట్ కనక జ్యోతి లతో కలిసి మిషన్ (లైఫ్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని అన్నారు.రిడ్యూస్,రీయూజ్ అండ్ రీసైకిల్ అనే కాన్సెప్ట్ భారతీయుల జీవనశైలిలో సంవత్సరాలుగా ఒక భాగమని అన్నారు.వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో మిషన్ లైఫ్ సహాయం చేస్తుందని పేర్కొన్నారు.వాతావరణ మార్పు కేవలం విధాన-సంబంధిత సమస్య అని,ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ సంస్థలు దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటాయని అందరిలోనూ ఒక అవగాహన ఉందన్నారు.కానీ ఇప్పుడు ప్రజలు వాతావరణ మార్పుల ప్రభావాలను అనుభవిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ జీవనశైలిలో కొన్ని మార్పులు తీసుకొస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

# ఆనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని బతికపల్లి ఆనుబంధ గ్రామమైన కొండయ్యపల్లి గ్రామానికి చెందిన బోగు లత (38) ఆనార్యో కారణాలతో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఇనుప రాడుకు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని గ్రామస్తులు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా కడుపునొప్పితో భాదపడుతూ చికిత్స చేసుకున్న తగ్గకపోవటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందన్నారు. కుటుంబ సభ్యులు పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కూమారస్వామి తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని చందుర్తి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ల కోసం బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేరాలని సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రచారంలో భాగంగా కళాశాల యొక్క ప్రత్యేకతల గురించి తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన లభిస్తుందన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిబ కనబచిరిచి మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు, సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం, గ్రంథాలయం, ఆట స్థలం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయాన్నరు. కళాశాల సదుపాయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్ని సౌకర్యాలున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తిలో ప్రవేశం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణాకర్, తిరుపతి, సంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**రామడుగు ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సేవా భారత్ కో ఆర్డినేటర్ ప్రదీప్ అన్నారు. మండల కేంద్రంలోని బెరాకా చర్చిలో వ్యాలీ ఆఫ్ బెరాకా మినిస్ట్రిస్ అధ్యక్షులు పట్టెం అబ్రహము సేవా భారత్ సహకారముతో బుధవారం ఆరోగ్య అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న ప్రదీప్ మంచి ఆరోగ్యం కోసం చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని సమతుల్య విలువలతో కూడిన పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. జిల్లా సైకాలజిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఎజ్రా మల్లేశం ఆరోగ్య విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాతావరణం మార్పుల వల్ల వచ్చే వ్యాధులు పరిసరాలు పరిశుభ్రత మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అబ్రహాము, పౌలు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు యువతకు స్పూర్తినిస్తాయి


## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మడ్లపల్లి గంగాధర్



**గంగాధర ప్రభాతవార్త:** క్రీడలు యువతకు మంచి స్పూర్తినిస్తాయిన యువతకు ప్రోత్సహించడానికి సిఎం కప్పు పేరుతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గంగాధర జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో మూడు రోజులు ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో గెలుపొందినవారికి బుధవారం మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర తో కలిసి క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వేణుకుమార్, ఎంపిఓ జనార్దన్‌రావు, పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బీరప్ప మహంకాళి ఉత్సవాల్లో బిజేపి నేతలు

**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో జరుగుతున్న బీరప్ప మహంకాళి ఉత్సవాలకు బిజేపి జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణరెడ్డి మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీన్‌రావు హాజరై మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఒంటెల కర్ణాకర్ రెడ్డి, పొచంపల్లి నరేష్, జిన్నారం విద్యాసాగర్, కల్లెం శివ, బండారి శ్రీనివాస్, ఎగుర్ల రవి, బండారి ఐలయ్య, కురుమ సంఘం అధ్యక్షులు ముత్త నరేష్, ఎగుర్ల రవి, కురుమ సంఘం సభ్యులు తదితరులు హాజరయ్యారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పటిష్ట చర్యలు

**- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రభుత్వం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 1, 2, 4, 7వ స్థాయిల సంఘం సమావేశాలను నిర్వహించారు. ఫైనాన్స్, ప్లానింగ్, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం పనులపై జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి, వాటి పరిధిలో జిల్లాలో జరుగుతున్న పనుల గురించరి చర్చించారు. జిల్లా ప్రజా పరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనులపై చైర్మన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు స్కూల్ యూనిఫారం, పుస్తకాలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, జిల్లాలో ఇప్పటి వరకు 92.4 శాతం స్కూల్ యూనిఫారం, పాఠ్య పుస్తకాలు వచ్చాయని, పెండింగ్ పుస్తకాలు సైతం తెచ్చుకొని సకాలంలో విద్యార్థులకు అందించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని జడ్పి చైర్మన్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, బయో మెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్మన్ పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు జరిగే విధంగా ప్రజాత్రినిధులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా వైద్య, ఆరోగ్య వాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, పనంచాయతీ రాజ్ అధికారి, జడ్పిటిసిలు బండారి రామ్మూర్తి, వంగల తిరుపతి రెడ్డి, చెలుకల స్వర్ణ లత, మ్యాధరవేని శారద, ఆముల నారాయణ, జడ్పి కో ఆప్షన్ మెంబర్లు దివాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.

## మూగ జీవాలను కాపాడిన సుల్తానాబాద్ ఎస్ఐ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం బొంగోని నర్సయ్యకు చెందిన ఇరవై గేదెలు మేత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడ్డాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్‌కు సమాచారం అందించగా, హుటాహుటిన బావి వద్దకు తన పోలీస్ బృందంతో చేరుకొని రెండు గంటలు శ్రమించి ఇరవై గేదెలను యువకుల సహకారంతో పైకి లాగి కాపాడారు. తన గేదెలను కాపాడినందుకు యాజమాని, రైతు బొంగోని నర్సయ్య సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కారంలో నవగ్రహాల ప్రతిష్టాపన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం జరిగింది. శ్రీనివాస ఆచార్యుల ఆధ్వర్యంలో చేపట్టిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సర ్పంచ్ అత్తె లలితా చంద్రమౌళి దంపతులతోపాటు గ్రామస్తులు నవగ్రహ ప్రతిష్టాపనలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ప్రారంభమైన నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, మాదాసి రమేష్, వీరగోని సారయ్య, రాజేశం, నాయిని చంద్రారెడ్డి, పోగలు అమర్నాథ్ రెడ్డి, రాజబాబు, బుచ్చయ్య, నరేష్, మల్లేష్, పోచాలు, భాస్కర్, రాజగట్టయ్య, కొమురయ్య, చంద్రమౌళి, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓసిపి 1ను సందర్శించిన డిఎంఎస్ మెకానికల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను డిఎంఎస్ మెకానికల్ సుధీర్ జీ బైసారే బుధవారం సందర్శించారు. ఓసిపి 1లో నడుస్తున్న భారీ యంత్రాలను ఆయన పరిశీలించారు. అలాగే యంత్రాలపై ఆపరేటర్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆంటీ కొల్లిషన్ ఏర్పాట్లను ఆయన పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ఆర్జీ 3 ఏరియా ఇంజనీర్ ఎలీషా, ఏరియా రక్షణాధికారి వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మెనేజర్ ఉదయ్ హరిజన్, ఇతర అధికారులు తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో మంథని కీ॥శే పద్మ రాజేందర్ కుమారుడు ప్రదీప్ కుమార్ శ్రావ్య, ఖమ్మంపల్లి గ్రామంలో ముక్కెర మణెమ్మ కీ॥శే రాజయ్యల కుమార్తె పూజిత ప్రశాంత్ వివాహ వేడుకల్లో, అదేవిధంగా మండలంలోని కేశనపల్లి గ్రామంలో కవ్వంపల్లి గట్టక్క గట్టయ్య కుమార్తె శృతి వివాహం వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు కానుకలుగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు పందుల వెంకటేశం, సిగిరి పోశం, తన్నీరు రాజేశం, ఉగ్గె మొగిలి, చిగురు అశోక్ తదితరులున్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

ముత్తారం, ప్రభాతవార్త.

చీఫ్ మినిస్టర్ కప్ 2023 మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బుధవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, తహశీల్దార్ కె.వరంధన్ హాజరై మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపివో బైరి వేణు మాధవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సింగరేణి డైరెక్టర్ ఇచ్చిన సర్క్యూలర్‌ను అమలు పరచాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై సింగరేణి డైరెక్టర్ ఇచ్చిన సర్క్యూలర్‌ను అమలు పరచాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 ఏరియా సిఎస్‌పి రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 7వ తారీఖు లోపు వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ సర్క్యూలర్ ఇచ్చినప్పటికీ క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకొని కాంట్రాకుట కార్మికుల వేతనాలపై డైరెక్టర్ ఇచ్చిన సర్క్యూలర్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కొయ్యల శంకర్, మాట్ల సమ్మయ్య, బి.చిన్నయ్య, జన్నారపు మధు, కొయ్యడ సురేష్, శనిగరపు క్రిష్ణ, గాజుల రమేష్, గంగుల వెంకటేష్, భూదారపు సురేష్ తదితరులున్నారు.

## సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణనుఅడ్డుకుంటాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణను అడ్డుకుంటామని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. గోదావరిఖనిలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఆర్జీ 1 ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసిపి 5లో సరైన మిషనరీ షవల్స్, డంపర్స్, డోజర్స్, లోడర్స్, గ్రేడర్స్, లైటింగ్ క్రేన్, హెవీ లోడ్స్ దింపేందుకు, ఎకి 2ంచేందుకు క్రేన్స్ ఉన్నప్పటికీ కూడా స్పేర్ పార్ట్స్ అందుబాటులో లేకుండా యాజమాన్యం కుట్రలు చేసి బ్రేక్ డౌన్ పేరుతో మిషనరీని నిల్వ ఉంచి, ప్రైవేట్ టెండర్ల ద్వారా షవల్, డోజర్, లోడర్, ఒక యూనిట్ ప్రైవేట్ వారితో నడిపించాలని కుట్రలు చేస్తుందని, ప్రైవేటీకరణ పేరుతో తెచ్చిన షవల్, డోజర్, లోడర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉధృతమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. వేసవి దృష్ట్యా గనులపై పని చేసే కార్మికులకు పని వేళలు మార్చాలని, రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోతరాజు భాస్కర్, నీలం శ్రీనివాస్, సల్వాజి మనోహర్ రావు, గొడుగు రాజ్‌కుమార్, బానోతు రంజిత్ తదితరులున్నారు.

## రాజీ మార్గమే ఇరువర్గాలకు శ్రేయస్కరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాజీ మార్గమే ఇరువర్గాలకు శ్రేయస్కరమని అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం గోదావరిఖని ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిర్వహించిన మోటార్ వాహన బీమా కేసులపై ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి, అనంతరం మాట్లాడారు. ఇరువర్గాలు సమస్యలపై చర్చించి రాజీ కుదుర్చుకుంటే ఇరువురికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, రాజీ మార్గమే రాజామార్గమని, సంవత్సరాల తరబడి కాలయాపన చేయకుండా ఇరు వర్గాలు రాజీమార్గంతో ఏకం కావాలని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు ఐదు కేసుల్లో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నారు. జూన్ 10న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను

# ముగిసిన సిఎం కప్ క్రీడా పోటీలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలోని మహాత్మనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సిఎం కప్ క్రీడలు కోకో, కబడ్డి, వాలీబాల్, 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్ మూడు రోజుల పాటు జరిగాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... పోటీల్లో ప్రతిభ కనబరిచి మండలాలలో గెలుపొందిన 40 మంది క్రీడాకారులకు జిల్లాకు పంపించడం జరిగిందని తెలిపారు. ఎండను సైతం జయించి, పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. యువత ఫోన్లు పక్కన పెట్టి ఆటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన వారు బాధపడకుండా గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి



జయశంకర్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో కోడం కనకయ్య, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో కిరణ్ కుమార్, ఎంపిటిసి ముప్పిడి సంపత్ రెడ్డి, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ రాజేష్, పిడి సమ్మయ్య, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ లో వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు



**మల్యాల, ప్రభాత వార్త:** కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆర్టీసీ బస్సు షెల్టర్ లో నిబంధనలకు విరుద్ధంగా మోటార్ సైకిళ్ళను పార్కింగ్ చేయడం పై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప అన్నారు. బుధవారం ఆయన బస్సు షెల్టర్ ను తనిఖీ చేశారు. బస్ షెల్టర్ ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని అన్నారు. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ లో ఎవరు కూడా వాహనాలను పార్కింగ్ చేయరాదని, షెల్టర్ లో ప్రయాణికులు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. అంతేకాకుండా బస్ షెల్టర్ వద్ద ఆర్టీసీ బస్సులను నిలిపి ప్రయాణికులను బస్సులో ఎక్కించుకునేందుకు ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు.

## ప్రయాణికులకు మరింత చేరువలో ఆర్టీసీ సేవలు

### – జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నరసప్ప



**మల్యాల, ప్రభాత వార్త:** ఆర్టీసీలో ప్రయాణం సురక్షిస్తామని, భద్రతతో కూడిన ప్రయాణం ఆర్టీసీతోనే సాధ్యమని, ప్రయాణికులకు అందుబాటులో ఆర్టీసీ రవాణా సేవలను అందిస్తుందని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప అన్నారు. బుధవారం ఆయన కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు కొండగట్టు స్టేజీల వద్ద బస్సుల రాకపోకలు, ప్రయాణికుల సంఖ్య, సమయపాలన, ప్రైవేటు వాహనాల నియంత్రణ, ఆర్టీసీలో ఆయా స్టేజీల వద్ద ప్రయాణికుల రాకపోకల రద్దీ వంటి అంశాలపై ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... ఆర్టీసీ ప్రయాణికులకు అందుబాటులో సేవలందించేందకు గాను త్వరలో ప్రణాళిక పరంగా ఆయా రూట్లలో ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులను నడిపిస్తామని అన్నారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా సురక్షితమైన భద్రతతో కూడిన ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బీరప్న కళ్యాణంలో పాల్గొన్న బిజేపి నాయకులు



**ఎలిగేడు, ప్రభాతవార్త :** ఎలిగేడు కురుమ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ బీరప్ప కళ్యాణ మహోత్సవము ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం బిజెపి నాయకులు సురేష్‌రెడ్డి ,వేగోలపు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సదయ్యగౌడ్‌లు పాల్గొని బీరప్పకు ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట బిజెపి నాయకుడు అమరగొండ గంగయ్య, రాయపాక మనోహర్‌లతో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఎలక్ట్రికల్ వెహికల్ షోరూం ప్రారంభించిన సిఐ రమేష్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో శ్రీ సాయి ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూంను జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్ షోరూం యాజమాన్యం మాట్లాడుతూ.... పెట్రోల్ రేట్లు పెరగడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్న తరుణంలో కరెంటు చార్జింగ్ స్కూటర్స్ అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించవచ్చని అన్నారు. అతి తక్కువ డౌన్ పేమెంట్‌తో లోన్ సౌకర్యం కలదని, ఎక్ఛేంజ్ అఫర్ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్, పోల్సాని సమ్మా రావు, బచ్చు భాస్కర్, షోరూం యాజమాన్యం మార్త తిరుపతి, అబ్బిడి తిరుపతి రెడ్డి, మేకల రాజిరెడ్డి, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 1984,1985 సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో 1084,85 లో కాల్వశ్రీరాంపూర్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. గత 38 సంవత్సరాల తరువాత ఎక్కడెక్కడో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకున్నారు. ఆ కాలంలో వారికి విద్య బోధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. సర్పంచ్ ఆడెపు శ్రీదేవితో పాటు ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, లింగయ్య, కృష్ణ శర్మ, రాజన్న, శంకరయ్య, మైసయ్య, సుధాకర్, సత్యనారాయణ, స్వామి దాస్, కాంత అక్కయ్య, అప్పటి చదువుల గురించి విద్యార్థులతో గడిపిన మధుర రోజుల గురించి విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారితో సుఖ సంతోషాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు తులా మనోహర్‌రావు, ఆడెపు రాజు, ఎండి ఫకీర్, కారుపాకల స్వామి, మంజుల, రామ్‌రెడ్డి, శ్రీలత, పద్మ, ఇమ్మడి శ్రీనివాస్, ప్రసాద్, శ్యాంసుందర్, రమణాచారి, సమ్మయ్య, సుమారు 52 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

## గట్టేపల్లి మురళి చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం సుల్తానాబాద్ మండలం గట్టేపల్లికి చెందిన స్వతంత్ర సమరయోధుడు గట్టేపల్లి మురళి చరిత్ర పుస్తకం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని గట్టేపల్లి మురళి కుమారుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు యోగా మాస్టర్ సంపత్‌కుమార్ రాయగా గ్రామసర్పంచ్ ఆడెపు శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ పుస్తకమును విడుదల చేసి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమేష్, పూర్వ ఉపాధ్యాయులు స్వామి దాస్, కాంత్ అక్కయ్య, సుధాకర్, సత్యనారాయణ, మైసయ్య, లింగయ్య, కృష్ణశర్మ, రాజన్న, శంకరయ్యతో పాటు తులా మనోహర్‌రావు, ఆడెపు రాజు తదితరులు ఉన్నారు.

## యువకులు క్రీడలపై అసక్తి పెంచుకోవాలి

### జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

**ఎలిగేడు, ప్రభాతవార్త :** యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. కేసీఆర్ కప్ 2023 ఆటల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. వాలీబాల్ క్రీడలో జూలపల్లి ప్రథమ బహుమతి గెలుపొందగా రెండో బహుమతి పెద్దాపూర్ టీం విజయం సాధించింది. కోకోలో వడ్కాపూర్ ప్రథమ స్థానంలో నిలిచింది. 100 మీటర్లు 400 మీటర్ల పరుగులు గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ ధారబోయిన నరసింహా యాదవ్, తహసీల్దార్ జయక్ష లతో పాటు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిఎం కప్ 2023 క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు

**- క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**



జమ్మికుంట, ప్రభాత వార్త:
సిఎం కప్ 2023 క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులను జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ 2023 ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికేట్స్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, కార్యక్రమం చైర్మన్ అండ్ కన్వీనర్ జి. కల్పన, ఎంపిడివో మున్సిపల్ కమీషనర్ జమ్మికుంట శ్రీనివాస్, మండల విధ్యాధికారి వి. శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సతీష్ కుమార్, జూనియర్ నాయకులు శ్రీహరి, పిఈటి సిబ్బంది బి. శేఖర్, జి. శ్రీనివాస్, బి. సత్యనారాయణ రేణుక, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



బుధవారం ఉదయం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామ నివాసి మారమల్ల అజయ్ కుమార్ (19) యువకుడు రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడు వీణవంకలోని టిఫిన్ సెంటర్‌లో పని చేసేవాడని మద్యం తాగుడుకు అలవాటు పడి అనారోగ్యంతో బాధపడగా ఎంజిఎం హస్పటల్ లో చూపించి వైద్యం చేయించారు. ఆయన మద్యం త్రాగుడు మాననందున అనారోగ్యంతో బాధపడుతూ జమ్మికుంట రైల్వే స్టేషన్ కి దగ్గరలో ఏదో రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు మృతుని తండ్రి రాజేందర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు జి. తిరుపతి రైల్వే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.

## ప్లాట్ ఫారం పై గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



జమ్మికుంట, ప్రభాత వార్త:
బుధవారం మధ్యాహ్నం ఒక గుర్తు తెలియని వృద్ధురాలు (80) బహుశా అనారోగ్యం వలన గాని లేక ఎండ తీవ్రత వలన గాని జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఫ్లాట్ ఫారం పై చనిపోయి ఉందని తెలిపారు. వృద్ధురాలు వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని, వంకాయ రంగు డిజైన్ బ్లౌజ్, కానంబరం రంగు చీర, దానిపై చుక్కల డిజైన్ కలదు. శవాన్ని హుజురాబాద్ గవర్నమెంట్ హస్పటల్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఏవైనా వివరాలు తెలిపిన వారు జి. తిరుపతి రైల్వే స్టేషన్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఫోన్ నెంబర్ 9949304574, 9440700039 అందించాలని తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఆడ్మిషన్లు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం కల్పించినట్లు మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత దేవి తెలిపారు. ఇంటర్ లో ఎంపిసి, బైపిసి, సీఈసి, ఎంఈసి గ్రూపులలో ఆడ్మిషన్ పొందుటకు గాను విద్యార్థులు ఈనెల 16 నుండి 25 లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడానికి ఎటువంటి ఫీజు అవసరం లేదని, ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సరితా దేవి కోరారు.

## సీఎం కప్ పోటీలు ముగిసాయి

కోరుట్లరూరల్, ప్రభాతవార్త:
తెంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కోరుట్ల కాలేజి గ్రౌండ్‌లో గత 3 రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 పోటీలు బుధవారం ముగిసాయి.కగా మండల స్థాయి కబడ్డీ,ఖో ఖో అటల్లో గెలుపొందిన క్రీడాలలో గెలుపోందిన విద్యార్థులకు ఎంపీపీ తోట నారాయణ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంఈఓ నరేషం,సూపరింటెండెంట్ శ్రీనివాస్,,పీఈటి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మహేందర్ యాదవ్ ను పెద్దపల్లికి బదిలీ చేయగా మంచిర్యాల నుండి ఎస్ఐ రామకృష్ణను పోత్కపల్లి కి బదిలీ చేశారు. బుధవారం బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రజలందరూ చట్టానికి లోబడి శాంతియుతంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన 100కు ఫోన్ చేయాలని సూచించారు. బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ కి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం కప్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపిపి రేణుక దేవి

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈనెల 15 నుండి నిర్వహించిన సిఎం కప్ బుధవారం ముసిశాయి. వివిధ గ్రామముల నుండి వచ్చి పోటీలో గెలిచిన విజేతలకు ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంఈవో ఏ. రాజయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఏపివో అబ్దుల్ వాజీద్, ఓదెల ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. మండలంలో గెలిచిన టీంలు జిల్లా స్థాయి పోటీలో పాల్గొనుటకు పంపబడును ఇట్టి సిఎం కప్ ను ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ.... గ్రామంలో ఉన్న యువత లో ప్రతిభను వెలికితీయుటకు ఈ కప్ నిర్వహించటం జరిగింది. ఓడిపోయినా వారు బాధపడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని తెలిపారు. ఓదెల మండల స్థాయి సిఎం కప్ విజయవంతం చేసినందుకు బి. కుమార్, పిఈటి విష్ణు, పిఈటి ప్రణయ్, పిఈటి మరియు స్వరూప కు సహకరించిన ఓదెల గ్రామ పంచాయతీ సిబ్బందికి సిఎం కప్ మండల కమిటి కృతజ్ఞతలు తెలిపారు.



## ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు...

**- విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీపీ పడగల మానస, ప్రజాప్రతినిధులు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని పద్మనగర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ మేరకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ పడగల మానస, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తేయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మంచి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల వల్ల మంచి ఫిట్నెస్ ఉంటుందని, శారీరకంగా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడాకారులకు ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో లచ్చాలు, స్థానిక సర్పంచ్ ముడారి పోచయ్య, తంగళపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచుల ఫక్షరం మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, నాయకులు పడగల రాజు, ప్రేమ్, లక్ష్మణ్, పీఈటీలు పద్మశ్రీ, జ్యోతి, రేణుక, బంటి, పర్శరాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగులు



చందుర్తి, ప్రభాతవార్త :
నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగు కార్యక్రమం వెలుగులు నింపుతుందని సనుగుల సర్పంచి లింగంపల్లి కరుణాకర్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసేందుకు గ్రామానికే వైద్య సిబ్బంది రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. అలాగే కిష్టంపేట గ్రామంలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పృథ్వి, నాయకులు లింగంపల్లి రాజం, అంబిరి నరేష్, కొమ్ము రమేష్, హెల్త్ సూర్ వైజర్ అంజయ్య, ఏఎన్ఎంలు వజ్రమ్మ, జ్యోతి, దేవలక్ష్మి, ఆశాలు వసంత, రమణ, చంద్రకళ, శ్రీలత, జ్యోతి, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవసాయం అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అదికారులను రైతులు నిలదీశారు. వడగండ్ల వానకు పంట నష్టపోతే కనీసం గ్రామంలో సర్వే చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం అంచనా లెక్కలు ఉన్నాయా అంటూ నిలదీశారు. వ్యవసాయ అధికారులు కనీసం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల తీరుపైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలి

**-ముగిసిన సిఎంకప్ పోటీలు**

**-మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి**

*మిర్యాలగూడ రూరల్, మే 17 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహించిన సిఎం కఫ్ 2023 మండస్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతలకు మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, క్రీడల కన్వీనర్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి ప్రశంసాపత్రాలతో పాటు క్రీడా దుస్తులను బహుకరించారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, ఖోఖోల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ ప్రథమ బహుమతి-అలగడప, ద్వితీయ-తడకమళ్ల జట్లు గెలుపొందాయి. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి మిర్యాలగూడ, ద్వితీయ బహుమతి-శ్రీనివాస్‌నగర్ జట్లు గెలుపొందాయి. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసేందుకు సిఎం పోటీలు ఎంతో ఉపయోపగడుతాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో అటలు అడాలని , క్రీడల్లో ప్రావీణ్యం పెంచుకొని



ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంఇఓ బాలాజీనాయక్, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, పిడిలు కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటరత్నం, సైదులు, వెంకటయ్య, ఏడుకొండలు, దేవేందర్‌రెడ్డి, జనార్ధన్, రజిత, శోభారాణి, షమీమ్‌అక్తర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్పు క్రీడలు

*పెన్‌పహాడ్, మే 17, ప్రభాతవార్త:*

గత మూడు రోజుల క్రితం స్థానిక కేజీబివి పాఠశాల ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం కప్పు మండల స్థాయి యువజన క్రీడలు బుధవారంతో ముగిసినట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. గత రెండు రోజుల నుండి క్రీడాకారులు ఎవరు రాకపోవడంతో మూడవ రోజు తాత్కాలికంగా వచ్చిన 4 టీంల క్రీడాకారులతో క్రీడలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాలను ప్రకటించారు. కబడ్డీ పురుషుల క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను ప్రకటించారు. కబడ్డీ పరుషుల క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను అనాజీపురం, అన్నారం, పురుషుల వాలీబాలు క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను గాజుల మల్కాపురం, అన్నారం, పురుషుల కోకో క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను అనంతారం, అన్నారం, పరుగుపద్యం, పురుషుల



క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గాజుల మల్కాపురం జి. సాయి, డి. శివ, అన్నారం జె. నాగస్వామి, ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులు గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శ్రీనివాస్, జానకి, అశోక్, పాషా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*దేవరకొండ,17మే, ప్రభాతవార్త:*

రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో తూం బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇప్పటికే అకాల వర్షాలతో వరి పంటలు దెబ్బతినడంతోపాటు ,ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు, అధికారలపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిదంగా రంగు మారి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు ఇచ్చి ,పంటభీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అధిక ధరలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు అందజేయాలని,లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ




కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనొద్దిన్, పార్లపల్లి కేశవరెడ్డి, కనకాచారి, నూనె రామస్వామి, పోలె వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి పాటుపడాలి

*తుంగతుర్తి 17 ప్రభాతవార్త*

మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాటుపడాలని ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ కోరారు. బుధవారం మండల పరిధిలోని తూర్పుగూడెం, గానుగుబండ, సంగెం గ్రామాల్లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచనలతో మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. తూర్పుగూడెం గ్రామ అధ్యక్షుడిగా కన్నెబోయిన శ్రీకాంత్, గానుగుబండ గ్రామ అధ్యక్షుడిగా వీరబోయిన అంజయ్య, సంగెం గ్రామ అధ్యక్షుడిగా జటంగి మల్లేష్ యాదవ్‌లతో పాటు ఆయా గ్రామాల పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే పేదల బ్రతుకులు మారుతాయని ఆశించిన ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వంలో పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామాల వారిగా గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగాని సుధాకర్, మహేందర్, రామచంద్రు, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో కేసిఆర్ మనువడు హిమాన్షు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మనవడు కల్వకుంట్ల హిమాన్షును ఆలయంలోకి ఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ

**విదార్థులతో మాట్లాడించిన కలెక్టర్ రిజిస్టర్లు**

**పౌష్టిక ఆహారం పరిశీలన**



*సూర్యాపేట, మే 17, ప్రభాతవార్త:*

పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీ నందు గల అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఆకస్మికంగా తనికీ చేశారు. పౌష్టికాహారం కేంద్రంలో వారు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటుగా అర్బన్ సీడీపీఓ కిరణ్మయి, ఆయా జయమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని సందర్శించిన సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

*దేవరకొండ,17మే, ప్రభాతవార్త:*



దేవరకొండ శాఖ గ్రంధాలయాన్ని నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విద్యార్థులను సమస్యల గురించి,సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రంధాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంధాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా కష్ట పడి చదవాలన్నారు.గ్రంధాలయానికి కావల్సిన పుస్తకాలు అందిస్తామన్నారు. ఆయన వెంకట పలువురు నాయకులు ఉన్నారు.

# సిఎం కప్ టోర్నమెంట్‌లో బామ్లానాయక్ తండా జయకేతనం



పాలకుర్తి, ప్రభాతవార్త.

చీఫ్ మినిస్టర్ కప్ టోర్నమెంట్‌లో మండలంలోని బామ్లానాయక్ తండా క్రీడాకారులు విజయకేతనం ఎగురవేశారు. గత మూడు రోజుల నుంచి బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రీడత్సవాల్లో బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారులు ప్రతీ విభాగంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీతోపాటు వంద మీటర్ల రన్నింగ్‌లో కూడా మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజక వర్గ స్థాయి క్రీడోత్సవాలకు అర్హత పొందారు. ముగింపు కార్యక్రమం బుధవారం వర్కర్స్ క్లబ్ ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి క్రీడాకారులకు పథకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బామ్లానాయక్ తండా క్రీడాకారులు అన్ని విభాగాల్లో తమ ప్రతిభను చూపడం పట్ల ఆమె వారిని అభినందించారు. అన్ని గ్రామాలు కూడా బామ్లానాయక్ తండాను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. ద్వితీయ స్థానంలో బసంతనగర్ జట్టు నిలబడింది. ఈ కార్యక్రమంలో హాజరైన జడ్పిటిసి సంధ్య కూడా క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, ఎంపీవో షబ్బీర్ ఫాషా, సర్పంచ్ రాజు నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ సర్వర్, పిఈటిలు తుల శోభా రాణి, కవిత, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ రేషన్ బియ్యం దందా



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందాకు అడ్డూ అదుపు లేకుండా విచ్చలవిడిగా సాగుతుంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ముస్తాబాద్ పోలీసులు పలు మార్లు అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని పట్టుకొని కేసులు పెడుతున్న మండలంలో మాత్రం అక్రమ రేషన్ బియ్యం దందా మాత్రం ఆగడం లేదు. కొందరు రేషన్ డీలర్లు లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకొని డిజిటల్ స్కానర్‌పై లబ్ధిదారుల వేలి ముద్ర తీసుకొని వారికి కిలోకు పన్నెండు రూపాయల చొప్పున డబ్బులు చెల్లించి బియ్యం దందా చేసే వారికి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ రేషన్ బియ్యం తరలించే వాహనాలకు నెంబర్ ప్లేట్ సరిగా కనిపించకుండా చేయడమో లేదా ఓ అంకెను లేకుండా చేస్తూ ఒక వేల ఆ వాహనం పట్టుబడితే రాజకీయ నాయకుల అండదండలతో అధికారులపై ఒత్తిడి తెస్తూ అప్పటికప్పుడు వాహనాలను మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో బుధవారం ఉదయం సుమారు 5గంటల సమయంలో ముస్తాబాద్ గ్రామానికి చెందిన పర్వతంపూర్ణ చందర్ తండ్రి శ్రీనివాస్ 28 సంవత్సరాల గల అతడు పికప్ వాహనంలో సుమారు 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా చుట్టూ పక్కల గ్రామాల్లో కొని ముస్తాబాద్ నుంచి నామాపూర్ వైపు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని వాహనాన్ని అందులో ఉన్న బియ్యాన్ని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. అయితే నామాపూర్ వైపు వెళ్తున్న వాహనం ఏ రైస్ మిల్లుకు వెళుతోందనే విషయం పోలీసులు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

# గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని పోతుగల్ గ్రామంలో మంగళవారం రోజున జరిగిన గ్రామ సభలో బస్టాండ్ ప్రాంతంలో ఉన్న పలు పార్టీల గద్దెలు వాహనదారులకు అడ్డుగా ఉన్నాయని, వాటిని తొలగించాలని తోట ధర్మేందర్ సభ దృష్టికి తీసుకు రాగా, అక్కడే ఉన్న ఓ వ్యక్తి గద్దలను తీసేయాల్సి వస్తే ముందుగా రోడ్డుకు అడ్డుగా ఉన్న గాంధీ విగ్రహాన్ని తొలగించాలంటూ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సర్పంచ్, సెక్రటరీల సమక్షంలో చేయడంతో, జాతిపిత మహాత్మ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదే రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఇప్పటి వరకు అతనిపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం ఉదయం పోతుగల్ బస్టాండ్ ప్రాంతంలో యువకులు ధర్నాకు దిగారు. తక్షణమే అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తోట ధర్మేందర్, కంచం శ్రీశైలం, ప్రశాంత్, రాకేష్ తదితరులున్నారు.

# సిఎం కప్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించి మంచి పేరు తీసుకురావాలని వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక, జడ్పి డిప్యూటి సీఈవో పవన్ కుమార్ అన్నారు. వీణవంకలో మూడు రోజుల పాటు జరిగిన సిఎం కప్ పోటీల ముగింపు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు మెమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. అత్యధిక క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మల్లారెడ్డి పల్లి క్రీడాకారులను ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మాడ వనమాల సాధవ రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్, ఉప సర్పంచ్ భానుచందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు కాంతా రెడ్డి, మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం బుధవారం జరిగింది. పాఠశాల ఆవరణలో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని వారు ఏ ఏ రంగాల్లో స్థిరపడ్డారో ఒకరినొకరు అడిగి తెలుసుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మేరీ, శ్రీనివాస్‌లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాజుల కుమార్, మెంగాని తిరుపతి, బుర్ర క్రిష్ణ, నిమ్మతి రమేష్, పోలం చిరంజీవి, మధూకర్, దివాకర్, నర్సింగం, గాదం శ్రీనివాస్, తిరుపతి గౌడ్, ఓదెలు, చంద్రమౌళి, జ్యోతి, సమత, లత, ఎడ్ల శ్రీనివాస్, కృపాకర్, మహేష్ తదితరులున్నారు.

# ప్రాచీన కళలకు ప్రాధాన్యత ఇవ్వండి

## జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్



మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామాలలో ప్రాచీన కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ అధ్యక్షుడు వంగ సుధాకర్ అన్నారు. మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి యక్షగానం మూడురోజుల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను ప్రోత్సహిస్తున్న కళాకారులను, కళాభిమానులు కళాపోషకులు వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో కళలు కనుమరుగు కాకుండా చూసుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. కళాకారులను ఎప్పుడు ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు ప్రోత్సహించాలన్నారు. కళాకారులను ప్రోత్సహించినప్పుడే కళాకారులు నూతోనోత్సాహం నెలకొని మరింత కళలో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బోట్ల కిషన్, మానకొండూర్ మండల కళాకారుల అధ్యక్షుడు పిట్టల సంతప్, ప్రధాన కార్యదర్శి పొలవేని సంపత్, వివిధ గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని

## బిజెపి నాయకుల డిమాండ్

ముస్తాబాద్, ప్రభాతవార్త.




మేజర్ గ్రామ పంచాయతీ తీర్మాణాలకు అనుగుణంగా సెట్ బ్యాక్ చేసిన తరువాత మాత్రమే ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో నిర్మాణాలు చేపట్టాలని ప్రజలకు తెలిపిన వారే అక్రమ నిర్మాణం చేపడితే ఎలా అని బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తన సొంత ఇంటిని సెట్ బ్యాక్ లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని, దీనిపై పలుమార్లు మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ కట్టడం నిర్మాణం ఆగడం లేదని, వెంటనే ఆ అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని మేజర్ గ్రామ పంచాయతీ ముందు ఉన్న గాంధీ విగ్రహానికి వినతి సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా, గతంలోనే పరిశీలించడం జరిగిందని, ఆ సమయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేదని, మరోసారి పరిశీలిస్తామని తెలిపారు.

# బీరప్ప కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో కురుమ కులస్థుల ఆరాధ్యదైవం బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు విజయ రమణా రావుకు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పిల్లాపాపాలతో చల్లగా ఉండేలా దీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, రజనీకాంత్ మాజీ సర్పంచ్ పడాల రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవనోశైలిలో మార్పులతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పర్యావరణానికి పరిరక్షించడానికి వ్యక్తిగత సామూహిక చొరవ అవసరమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ చాంబర్‌లో లైవ్ మిషన్ లైవ్ ఎన్విరాన్ మెంట్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్యూస్ రీయూజ్ అండ్ రీసైకిల్ అనే కాన్సెప్ట్ భారతీయిల జీవనశైలిలో సంవత్సరాలుగా ఒక భాగమని అన్నారు. వాతవరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో మిషన్ లైవ్ సహాయం చేస్తుందని పేర్కొన్నారు. వాతవరణ మార్పు కేవలం విధాన సంబంధిత సమస్య అని ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ సంస్థలు దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటామని అందరిలోను అవగహన ఉందన్నారు. ఇప్పుడు ప్రజలు వాతవరణ మార్పుల ప్రభావాలను అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిడబ్ల్యూవో లక్ష్మిరాజం, కనకజ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాలలో వసతి కోసం దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాలలో వసతి కోసం కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థుల కొరకు పెద్దపల్లి బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి, సుల్తానాబాద్‌లో బాలురకు ఒకటి, మొత్తం 3 ఎస్సీ కళాశాల వసతి గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ పరిసర ప్రాంత షెడ్యూల్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఎస్సీ కళాశాల వసతి గృహాలలో వసతి కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్‌లు తమ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పోస్టు మెట్రిక్ ఎస్సీ కళాశాల వసతి గృహాలలో దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# మన ఊరు మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ పరిధిలోని రుద్రవరం ఆర్అండ్ ఆర్ కాలనీలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, తదితర పనులను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునరుద్దరించాలని చెప్పారు. స్కూల్‌లో వాటర్ లీకేజీలను అరికట్టాలన్నారు. రెండు పాఠశాలలో కలిపి 270కి పైగా విద్యార్థులు ఉన్నందున టాయిలెట్లు సరిపడక పోతే ఉపాధిహామీ పథకం కింద అదనపు టాయిలెట్ల బ్లాక్‌లు నిర్మించాలన్నారు. పాఠశాలలో డ్యామేజ్ అయిన కిటికీలు, తలుపులు మరమ్మతులు పనులను వెంటనే చేపట్టాలన్నారు. రెండు పాఠశాలల విద్యార్థులు సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న ఆవరణను గ్రౌండ్‌గా మార్చడం సాధ్యమవుతుందో లేదో నివేదిక అందించాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సంకెపల్లి ఆర్అండ్ఆర కాలనీలోని సంకెపల్లి, రుద్రవరం, ఆరెపల్లి ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా త్వరగా వరిధాన్యం తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం వేగంగా తరలించేందుకు అవసరమైతే లారీలను సమకూర్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్యాబ్ ఎంట్రీ 90 శాతంపైగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన మరుగుదొడ్లు, ప్రహరీ, ఎలక్ట్రికల్, వంటగది, నూతన తరగతి గది నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ శాత్రాజుపల్లిలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలలో ఉపయోగంలో లేని పాత వంటగదిని తొలగించాలన్నారు. జిల్లాలో మొదటి విడతలో పనులు చేపట్టిన అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కలరింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# 5 నెలల ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి

- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నాగలైశ్వర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఐదు నెలల ఫౌండేషన్ కోర్సుకు దరఖాస్తు చేసుకున్న వారు ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నాగలైశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సితో వివిధ పరీక్షల కోసం అందించే శిక్షణ మొదటి బ్యాచ్ 5 నెలల ఫౌండేషన్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని గతంలో తెలియజేశామని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ, దివ్యాంగుల అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా పరీక్ష ప్రవేశ హాల్ టికెట్లను మే 17 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. మే 21న ప్రవేశ పరీక్ష కేటాయించబడిన సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

# పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలి

- పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్




**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ అన్నారు. ఈనెల 17 నుంచి 23 వరకు జరుగుచున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామ పంచాయతీ విలాసాగర్ ను ఆయన సందర్శించారు. విలాసాగర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, ఇంకుడు గుంతలు, జిపి నర్సరీ, కంపోస్ట్ షెడ్డు అవెన్యూ ప్లాంటేషన్ గ్రేవ్ వాటర్ మేనేజ్‌మెంట్ పనులను పర్యవేక్షించారు. అలాగే గ్రామంలో ప్రతినిత్యం ప్రతిరోజు సానిటేషన్ నిరంతరం జరగాలని గ్రామాన్ని ఎల్లప్పుడూ పచ్చదనం పరిశుభ్రతతో ఉంచాలని తెలిపారు. గ్రామ ప్రజల జీవన ప్రమాణ పెంపుకై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ హరికృష్ణ, హుజురాబాద్ డిఎల్‌పిఓ శ్రీలత, ఎంపిడిఓ కల్పన ఎంపివో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జి. మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పింగళి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని అయిలాపూర్ గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మకరంద్ మాట్లాడుతూగ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు, కంపోస్ట్ షెడ్, కిచెన్ గార్డెన్, పలు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ లక్ష్మీనారాయణ, డిపిఓ దేవరాజం, ఎంపిడిఓ నీరజ, సర్పంచ్ పిడుగు రాధసంధయ్య, కార్యదర్శి నరేష్, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ముంపు గ్రామాలను సంబంధించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించి వారికి పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలో జిల్లా అధికారులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదించిన అంశాలపై ముంపు గ్రామాలైన రాంనూర్, తాళ్ల కొత్తపేట, చెగ్యాం, కోటిలింగాలు, ముక్కరావుపేట గ్రామాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముంపు గ్రామంలో ఇల్లు కోల్పోయిన 135 కుటుంబాలకు పరిహారం అందించాలని, ఆబాది భూమికి పరిహారం అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులని ఆదేశించారు. అలాగే ముక్కరావుపేటలో సుమారు 36 ఎకరాల అసైన్డ్ భూములకు పరిహారం అందించుట గురించి అధికారులకు సూచించారు. ఇతర అంశాలపై కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ రాఫీల్ దావ్దం, జగిత్యాల పెద్దపల్లి ఆర్డీవోలు వెంకటమాదవరావు, ఆర్ అండ్ బి అధికారులు, పర్యవేక్షకులు, ముంపు గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మేజర్ పంచాయతీ పరిధిలోని శ్మశాన వాటిక వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్‌ను అక్కడ నిర్మించవద్దని, మరో చోటకు తరలించాలని చుట్టూ పక్కల పరిసర ప్రజలు ఎంపిడిఓ రమాదేవి, ఎఈ వినయ్‌లకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్, శ్మశాన వాటికలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దోమలు, ఈగలు, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని, ఉన్న డంపింగ్ యార్డ్‌ను తరలించాలని పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసి విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని, మళ్లీ ఇప్పుడు నూతనంగా మరో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధ పడటంతో పనులను అడ్డుకొని ఇక్కడి నుంచి తరలించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పనులను నిలిపివేసి అధికారులు వెనుతిరిగారు.

